# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 41
స్థాపితం: 1930
9-10-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి


# అదనుచూసి అణచివేస్తాడా ఎన్టీఆర్?

(మా హైదరాబాదు విలేఖరి)

రెండువారాలపాటు రాష్ట్ర రాజకీయాలలో తుఫాను రేపిన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి వివాదం చల్లారినా తాడుమారోతాయని ఆశపడిన రాజకీయ వాదులకు నిరాశే మిగిలింది.

ఈ వివాదం ఎంత నాటకీయంగా మొదలైందో, అంతే నాటకీయంగా అంతమైంది. దానిసత్య భావాలను పుణికి పుచ్చుకున్న శ్రీనివాసులురెడ్డి విప్లవ కారుడు కాబోవడం ఎంత విచిత్రంగా జరిగిందో, ధిక్కారమును పైరతేని రామారావు, అవమానాల్ని దిగమింగి రాజీ పడటమూ అంతే ఆశ్చర్యంకల్పించింది.

శ్రీనివాసులురెడ్డితో అసంతృప్తి, తిరుగుబాటు ఒక్కరోజులో వచ్చినవి కావు. నాలుగైదునెలల క్రితమే అగ్ని పర్వతం కుతకుత ఉడకడం ప్రారంభమైంది కొందరు మంత్రుల దగ్గర, అంతరంగికుల దగ్గర ఆయన పలుమార్లు బయటపడ్డాడు. 'ఈనాడు' రామోజీరావును కలిసి మూడుగంటలపాటు తన గోడు అంతా వినిపించాడు. ముఖ్యమంత్రికి తన అభిప్రాయాలు అర్థమయ్యేట్లు ప్రవర్తించాడు. కానీ ఫలితం కన్పడకపోవడంతో పత్రికలను ఆశ్రయించాడు. తనపేరు ప్రత్యక్షంగా బయటకు రాకుండా, తన అక్కసునంతా వెళ్ళగ్రక్కి ఎన్టీఆర్‌ను ఇరకించాడు.

అయితే ఎన్టీఆర్ ఈ వట్టాల్లో అరుపులకు బెదిరేరకంకాదు. రాయల్ హోటల్, వసంత విహార్‌వంటి అన్నీ కొనడాలలో అక్రమాలు: రామకృష్ణ స్టూడియో, నాచారం ఆశ్రమాల విషయంలో చట్టాల అతిక్రమణలు, అవినీతి కథలకు సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలు శ్రీనివాసులు రెడ్డి సేకరించి పెట్టుకోవడమే ఆయనకు గుండె గుబులు కల్పించినట్టుంది. రెవిన్యూ కార్యదర్శి కార్యాలయంనుంచి ఈ అన్ని ఫైళ్ళు తెప్పించుకుని, ఫోటో కాపీలు తీసుకున్నాడని ఇంటలిజెన్స్ వర్గాలందించిన సమాచారం ఆయన్ను అధికంగా బెదరగొట్టినట్టుంది.

ఒక దశలో ఎన్టీఆర్ శ్రీనివాసులు రెడ్డిపై కఠినచర్య తీసుకోవాలనే తలపెట్టారు. అందువల్లే 4, 5 తేదులలో ఇంటర్వ్యూకూడా ఇవ్వకుండా తప్పించుకున్నారు. కానీ ఈ దశలో ఏమిచేసినా శ్రీనివాసులురెడ్డి ప్రజలలో తనపట్ల వ్యతిరేకతను సృష్టిస్తారని; రెడ్డి కులస్థులను రెచ్చగొట్టినట్టు) భయపడినట్టుంది. అ జ్యోతో నే మనసు చంపుకొని ఆయన ఇద్దరల్లుళ్ళను, ముద్దు కృష్ణమనాయుడిని రాజీకి రాయబారం పంపారు. ఎన్టీఆర్ జీవితంలో అగస్టు సంక్షోభం తర్వాత, ఇంతటి లొంగుబాటు తత్వం ఎన్నడూ ప్రదర్శించి వుండరని పరిశీలకుల అభిప్రాయం.

—కొరవ 12వ పేజీలో

## క్షమాభిక్ష!

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి 8 తేది ఉదయం క్షమాభిక్ష ప్రసాదించారు. తమ్ముడు, శ్రీనివాసులురెడ్డితో కలసి తన దగ్గరకు వచ్చిన ఎన్సి దగ్గర ఆయన, చేసినతప్పులకు చెంపలు వేసుకొంటున్నట్టు పశ్చాత్తాపం ప్రకటించి, తిరిగి పునఃప్రవేశ భాగ్యం ప్రాప్తిరస్తు అని దీవించి పంపారట ఏమిరౌరాగ్యమండీ!

పోయింది, అటు ముఖ్యమంత్రి, ఇటు రెవిన్యూ మంత్రికూడా తెలుగుదేశం అంగీకరించలేక సర్దుకపోయారు. ఈ వివాదంతో తెలుగుదేశం బండారం బయటపడుతుందని, కనీసం కొందరి జాతకాలైనా తారుమారౌతాయని ...

## శీనయ్య, రామయ్య రాజీ జనం కళ్లనీరు తుడవడానికేనా?

## శ్రీమహాలక్ష్మి!

తమ్ముడిపై కోపం తనపై చూపి, తన ఇంటికి తన బంధువులనే రాకుండా కట్టడిచేసిన 'దాటగాడికి' చివరకు తానే దిక్కయి పార్టీ ప్రవేశభాగ్యం కల్పించింది శ్రీమతి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి! ఎవ్వరూ వీధిముఖంచూడని తన మరదలు, తనకోసం వేకువనే ముఖ్యమంత్రితో ఒంటరిగా 'రహస్య' మంతనాలాడి, తనకు రాజకీయభిక్ష ప్రసాదించినందుకు ఎన్సీ పులకితాంకుడై వుంటాడు.

పీకలూ కూకలు అయినా మగవారు తప్పు దద్దమ్మలైన వృడు వీరనారిగా రంగప్రవేశం చేసి, తన కుటుంబం 'పరువు' బజారుపాలు కాకుండా కాపాడిన శ్రీమతి శ్రీలక్ష్మమ్మ నిజంగా నల్లపరెడ్డి వంశానికి శ్రీమహాలక్ష్మి! సిగ్గు! సిగ్గు!!

# అన్న కోసం తాను బలికి సిద్ధపడ్డాడా? అదృష్టం తన ముఖం చాటేసిందా?

రాజకీయాలలో స్థిరత్వం ఎంత అస్పష్టమైనదో రవిమ్యాం మంత్రిని చూస్తే తెలిసిపోతుంది. ముఖ్యమంత్రి తర్వాత అంతటివాడిగా, ఆయనకు అత్యంత సన్నిహితుడుగా పేరుతెచ్చుకున్న నిన్నమొన్నటివరకు శ్రీనివాసులురెడ్డి. క్యాబినెట్‌లో వంటరి బెంచ్ కూడా చేసేవని కదే కదే ప్రకటించుకున్నారు. జిల్లాలో అందరికీ తెలుగుదేశం వారులను తుంచేసేటట్లుగా మార్చి, తాను తిరుగులేని బలముని అయ్యారు తానాడింది ఆట, పాడింది పాటగా జరిపుకున్నారు. ఈ రోజుకు జరిపి అసమానులగా తమకు సూకలు చెల్లాయనే నిన్పృహతో నీరుగారిపోయి వుండిపారు.

అంత నిర్మలంగా, స్వాతి కార్తెలో ముద్దు తునకవలె తేటంగా వుండిన శ్రీనివాసులురెడ్డి రాజకీయాకాశంలో ఇంత హఠాత్తుగా కారుమబ్బులు క్రమ్ముకుంటాయని ఎవరు ఊహించారు? ఎట్లా ఊహించగలరు? ప్రేమ్మ పాతాళానికి పోగి, ఊడలు దిగిన మర్రిచెట్టు పిల్లగాలంతే కూలిపోతుందని ఎవరాశించాము? ఎట్లా ఆశించగలరు?

అంతా మాయ! కలయో వైష్ణవ మాయయో అర్థంకాని విచిత్ర పరిస్థితి! ఇంద్రజాల మహేంద్రజాల ప్రదర్శన తిలకిస్తున్న భ్రాంతి! మేరునగ ధీరుడివలె వున్నవాడు, తెల్లారేసరికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి ప్రతికవలసిన గతికి దిగజారిపోయారు నిజంగా జాలి తలాల్సిన స్థితి శ్రీనివాసులు రెడ్డిది!

అన్నగారి అడుగులకు మడుగులొత్తుతూ, ఆయనపై ఈగవాలినా విరుచుకుపడుండిన శ్రీనివాసులురెడ్డిలో అంత హఠాత్‌గా మార్పు రావడానికి కారణమేమిటి? అన్నను తిసేశారన్న ఆవేశమా? అవినీతి ఆరోపణలు వస్తున్నాయన్న వెరపా? కాంగ్రెస్‌వారుల మాటలు ముఖ్యమంత్రి వింటున్నారన్న కినుకా? పత్రికలు పాయ వ్రాతలు వ్రాస్తున్నాయన్న ఆక్రోశమా? అన్నీ అనుభవించామన్న భరోసానా? మాటలెందుకు పదాలన్న అభిమానమా? నన్నెవరేమి చేయగలరన్న అహంభావమా? అన్నతోనహా అందరి జాతకాలు నా దగ్గరున్నాయన్న బెదిరింపా? స్వంత సోదరుడే చీదరించుకున్నప్పుడు, పదవివుండి ప్రయోజనమేమిటన్న నిర్వేదమా? 'ఇంత'కంటే అధికంగా ఏమిహాని చేయగలరన్న తెగింపా? వీటన్నింటినీమించి అదృష్టదేవత ముఖం చాటేస్తున్నదా?

ఏకారణంతో ఆయన ఇట్లా మారిపోయారు? రాజకీయ ఆత్మాహుతికి తలపడుతున్నారు? ఎన్టీఆర్‌తో విభేధించి వెలుపలకు రావడం ప్రస్తుత పరిస్థితులలో అత్మహత్యాసదృశ్యమే కదా. రాజకీయంగా మహర్దశ అనుభవిస్తున్న వ్యక్తి అందుకు సిద్ధపడ్డాడంటే బలీయమైన కారణమేదో వుండితీరాలి! అది ఏమైవుంటుందన్నదే ఇప్పుడు అందర్నీ వేధిస్తున్న ప్రశ్న.

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మారాము గంగాధరంల వలితత్వంతోనే ఉక్రోషాన్ని దిర్పుగొట్టుకున్నాడని పరిశీలకులు చెప్తారు! "జానికి మొరటు దిన్ని మంత్రి సీరియస్‌గా తీసుకోలేదు. ఎగసి కూడా రేడియోలో వార్త వింటూనే వళ్ళు తెలియని ఆవేశంతో బాదాలత్వం ప్రదర్శించినా, తర్వాత తమ్ముడి అభీష్టం మేరకు నోరు కట్టేసుకున్నారు!

కానీ పార్టీ వెలి ఉత్తర్వులకంటే, దానిపై 'జమీన్‌రైతు' వ్యాఖ్యలే ఎగసి ఎక్కువగా కలత పెట్టాయట. ముఖ్యమంత్రి కోటకు వచ్చి, తనను పలకరించక పోవడం; జమీన్‌రైతు కూడలిలో జరిగిన ఎలుకతో పోల్చడంతో ఆయన పెట్రేగిపోయి కుటుంబాన్ని అడవాళ్ళతోనహా అడ్డంగా, నిలువునా చీల్చిపారేసి, తన వాళ్ళవరూ శివయ్య గడప తొక్కకూడదని లక్ష్మణరేఖ గీచాసట.

ఒకవైపు ఈ కుటుంబ కలహం, మరొకప్రక్క ముఖ్యమంత్రి అవమాన పూరితమైన ధోరణి, ఇంకొకప్రక్క అసంతారు "తప్పుదేసి" తప్పించుక తిరుగుతున్నారన్న జోడ శ్రీనివాసులు రెడ్డిని ఉన్మత్తుడ్ని చేసినట్టున్నాయి. పత్రికా వ్యాఖ్యలు చురుకు తగలకుంటే ఆయన మరికొంతకాలం గుంభనంగా వుండేవాడేమో!

పైపెచ్చు తన తిరుగుబాటు శంఖారావానికి పత్రికలని సాధనాలుగా వాడుకున్నారు మంత్రి. ఆంధ్రజ్యోతి ఈనాడులో వచ్చిన వార్తా కథనాలన్నీ ఆయన స్వంతమాటలే! కొందరు విలేఖరుల ముందు రహస్యంగా తన మనసులోని ఆవేదనంతా వెళ్ళగ్రక్కి, వాటంతట అవి బయటపడ్డట్టు వ్రాయించి, రాజకీయ వాతావరణంలో వేడిపుట్టించాడాయన.

చూడగా నిజానికి శాంతస్వభావుడుగా కన్పించే శ్రీనివాసులురెడ్డి ఎంత ఉద్రేకపరుడో ఈ సంఘటనలు రుజువుచేస్తున్నాయి. తెలుగుదేశం సమావేశంలో తనను కోర్టుమార్షల్ చేశారన్న కసితో ఆవంతా అతిపై వంతంపట్టి, అంతం చూశారు. ఉదయగిరి సమావేశంలో ముఖ్యమంత్రి ఉన్మాద ప్రేలాపాలను తనకన్వయించుకుని తప్పుట్టకట్టిన కాంగ్రెస్‌వారులపై కసి పెంచుకుని ఎన్టీఆర్ పైనే ధ్వజమెత్తారు.

ఆయనే చెప్పినట్టు ఎన్టీఆర్ అట్లకంటే కాంగ్రెస్ తప్పట్లే మంత్రిని విప్పినాన్ని తెలాయి ఈ పాలాక్ విషణ్ణానికి అది ఒక ప్రధాన ప్రేరణ!

రాదాపు మూడు నెలల నుంచి లోలోపలే కుతకుత ఉడుకుతుండిన అసంతృప్తి అగ్నిపర్వతాన్ని ఈ సంఘటన ఒక్కపెట్టున పేల్చి పారేసింది. మాటల రూపంలో లావా వెల్లువ వెలికివచ్చి మొత్తం దగ్ధం చేసింది.

ఈ సంక్షోభాన్ని కంతటికీ ఎన్టీఆర్ కన్నా కాంగ్రెస్‌వారులు, కాంగ్రెస్ అనుకూలురైన విలేఖరులు, జమీన్‌రైతు పత్రిక కారణమన్న దుగ్ధ శ్రీనివాసులురెడ్డి మనసులోవుంది. నెల్లూరులో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో కూడా ఆ దుర్నీతివిషయాన్ని అన్యాపదేశంగా ప్రస్తావించారు. నెల్లూరు విలేఖరులు కొందరు 'కాంగ్రెస్ లైన్' తీసుకొని తనను రాజకీయంగా హత మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 'జమీన్‌రైతు' నారాయణమ్మపై తన వ్యాఖ్యను వక్రంగా చిత్రించినందువల్ల, కొందరు దాన్ని తెల్లారేసరికి ఎన్టీఆర్ ఎదుట పెట్టారని; అది చదివి ఆయన మనసు కష్టపెట్టుకున్నాడని ఆవేదన చెందాడు. పత్రికలు, పాత్రికేయులే తమమధ్య వుండు పెరుగుతున్నారన్నది ఆయన అభిప్రాయం కావచ్చు.

నిజానికిదంతా శ్రీనివాసులురెడ్డి దురదృష్టమనికూడా అనుకోవలసివుంది. ఈ నాలుగేళ్ళలో ఆయన ఇంతకంటే అవమానాలు ఎన్నో ఎదుర్కొన్నారు. ఇప్పుడు చెప్పరూ కంగని ఆవేశం, నోటి దురుసుతనం ఇప్పుడు వచ్చాయంటే కాలం కలిసిరావడంలేదనే కదా అనుకోవాలి! ఎన్టీఆర్ రెవిన్యూమంత్రిని కిందపెట్టే వర్షం కురిపించే బొమ్మగా మార్చి అందరిమీదకు ఎగదోలుతుండేవాడు; భస్మాసుర వరంవలె ఇప్పుడా బొమ్మ ఆయనపైకే ఎగిరెగిరిపడుతూ వస్తోంది.

శ్రీనివాసులురెడ్డి రాజకీయ ఆత్మహత్యా ప్రయత్నానికి ఎగసి వెరే ప్రధానకారణమైతే మాత్రం- ఆయనకు రక్తపాశంపై వున్న ప్రేమకు జోహార్లు చెప్పవలసిందే! అన్నకోసం తమ్ముడి త్యాగాన్ని, నిజంగా ఒక తెలుగు సినిమా కథకు ముడివస్తువుగా వాడుకోవచ్చు ★

> ## శ్రీనివాసులురెడ్డి రాజకీయ ఆత్మాహుతి యత్నానికి ప్రేరణ ఎవరు? కారణం ఏది?

> ## ఎన్టీఆర్‌కు పేరడీ!
>
> శ్రీనివాసులురెడ్డి ఈ మధ్య చేస్తున్న కొన్ని వ్యాఖ్యలు ఎన్టీఆర్ మాటలకు పేరడీ కట్టినట్టున్నాయి! 'నా శేషజీవితం ప్రజాసేవకే అంకితం' అని, "ప్రజల సమస్యల పరిష్కారంలో తనకెంతో ఆత్మసంతృప్తి కల్గుతున్నదని", ఎన్టీఆర్ స్టైలులోనే మాట్లాడుతున్నారాయన. ఇది ముఖ్యమంత్రిని హేళన చేయడమో లేక సహవాసదోషమో పాఠకులే నిర్ణయించుకోవాలి!

## పద్యాలు గేయాలు

### ఈ చెమ్మలేని దేశంలో...

-రసిక్

ఈ చెమ్మలేని దేశంలో
చెమ్మ మరీ కరవైన ఆ ఏకాశిరాష్ట్రంలో
చెమ్మ మరీ మరీ మృగ్యమైన ఆజిల్లాలో
చెమ్మ మరీ మరీ మరీ నిండుకున్న
ఆ గ్రామంలో
సహగమనంపేరిట నిన్నమొన్న జరిగిన
ఘాతుక కిరాతక దారుణాన్ని
విన్న ఎందరిగుండెలు చెమర్చాయి,
చదివిన ఎందరికనులు చెమ్మగిల్లాయి,
ఈ చెమ్మలేని దేశంలో....

సహగమనం
అయితే హత్య ఔతుంది
కాకుంటే ఆత్మహత్య ఔతుంది
దాన్ని దీన్ని రెంటినీ
మళాలా, చట్టాలా ఒప్పుకోకున్నా
నిరుడుమరుడుగా, బాహాటంగా
సజావుగా సాగిపోతున్నాయి
సహగమనాలు
ఈ చెమ్మలేని దేశంలో....
మొన్నటి మహాసీయుడు
రామమోహనరాయి గుండెలో
నిన్నటి మహానుభావుడు
వీరేశలింగంపంతులు కన్నుల్లో
తృప్తియైనపడిలో, అనేకచెమ్మలో
శతసహస్రాంశమైనా
ఊరుతున్నవా తడి, చెమ్మ
నేటి యావద్భారతానీకం
గుండెల్లోనూ కలిసి?
నేటి సమస్త భారతీయనేత్రాల్లోనూ వెతసి?
అందుకే అంటున్నది.
ఈ చెమ్మలేనిదేశంలో....

అహంకారం, అధికారం ప్రబలివున్న
అఖిలభారత పురుషప్రపంచం
ఆత్మావలోకనం చేసుకుంటుందన్న,
కప్పిన నివురును వదల్చుకొని
కణకణలాడే అగ్నికణికల్లా
స్త్రీలోకం చైతన్యవంతమవుతుందన్న,
ఆ లక్ష్యసిద్ధికై కవులకలాలు
కదలుతాయన్న
కోరిక నెరవేరుతుందా,
ఇదీ ఈ చెమ్మలేని దేశంలో....

### దేహమే స్నేహం

-సత్యపేటి శ్రీకాంత్

★

కళ్ళు రెండు,
చూపొకటే!

కాళ్ళు రెండు
నడకొకటే!

రెండు పెదవుల రెపరెపల,

-కొరవ 8వ పేజీలో

## తరంగాలు

### పత్రికల విశ్వరూప ప్రదర్శన

సామాజికజీవనంలో పత్రికల ప్రభావ పరిమాణానికి ప్రస్తుత రాష్ట్ర రాజకీయ సంక్షోభం అద్దంపడుతూంది. పత్రికలను చులకనగాచూసే రాజకీయ పెద్దమనుషులను, అధికార మదోన్మత్తులను ఈ సంఘటనలు చుక్కమన్పించి తీరుతాయి.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పత్రికా వార్తలకు విలువ తగ్గిపోయింది. ఎంత పెద్ద అవినీతి సంఘటనను, అధికార్ల కుంభకోణాలను బయటపెట్టినా; ప్రభుత్వ ధోరణులపై ఎన్ని పత్రికలు సంపాదకీయాలు వ్రాసినా; హేళనాత్మక వ్యాసాలు, కార్టూన్లు ప్రచురించినా గద్దెమీద మన్నవాడికి చీమ కుట్టినట్టుకూడా వుండేదికాదు. పత్రికలే చదవని ప్రభుద్దుడని ఘనంగా చెప్పుకున్న ఎన్టీఆర్ ప్రభుత్వాధినేత అయినప్పుడు, అధికారులు యథారాజా సామెతలోనే కదా వ్యవహరిస్తారు?

విచిత్రమేమిటంటే 84 ఆగస్టు సంక్షోభంలో రామారావుకు పునః పట్టాభిషేకం చేసింది పత్రికలే! ఆవేళకంటే ఆయన ఎంత బిగ్గరగా రోదించినా, పంచ హైకోర్టు తీర్పులు ఎందరికి చూపించినా ఫలితం వుండేదికాదు! పత్రికలను ఏచెప్పినా వాడుకుని పైకెక్కి, ఎగిసి తన్నడంలో ఎన్టీఆర్ తనకు సాటివరూ లేరన్పించుకున్నారు!

అప్పటిదె పత్రికలు ఆయన ప్రభుత్వాన్ని ఒక్క కుదుపు కుదిపాయి. శ్రీనివాసులురెడ్డికి రామారావుకు మధ్య మనస్పర్థలు వున్నాయోలేదో కళ్ళతో మనం చూడలేదుగాని, చూసినదానికంటే ఎక్కువే వ్రాశాయి పత్రికలన్నీ! ఎన్‌సి బహిష్కరణ విషయమై నంబర్ వన్, నంబర్ టుల మధ్య జరిగిన సంవాదాన్ని జమీన్‌రైతు బయటపెట్టి ఈ పరంపరకు నాంది పలికింది; ఆ తర్వాత ఆంధ్రజ్యోతి విప్లవ రాజేసింది; చివర్న ఈనాడు మంటలు రేపింది. ఆయితే అంతా తగలబడిపోతుందన్న సమయంలో ఇద్దరూ ఒకరి బెదిరింపులకు మరొకరు లొంగిపోవడంతో కథ సుఖాంతమైంది.

ఇదంతా ఎందుకు చెప్పుకోవలసి వస్తున్నదంటే, పత్రికలను తుస్కారంగా చూస్తున్న ముఖ్యమంత్రి ఆ పత్రికలే సృష్టించిన తుఫానుకు తమలపాకులాగా వణికిపోయాడని చెప్పడానికే! పాత రోజుల్లో పత్రికల్లో ఒకవార్త వస్తే, ఒక అవినీతి కుంభకోణం వెలికివస్తే వెంటనే చలనం కన్పించేది. అధికారులూ జడుసుకునేవారు, అనధికారులూ ఉలిక్కిపడేవారు. కొంతకాలమైనా పరిస్థితులు తక్కువనేవి. ఇప్పుడు పత్రికలెంత వ్రాసినా, ఎన్నిసార్లు వ్రాసినా అరణ్యరోదనే తప్పు, దున్నపోతుమీద వాన కురిసినట్లే తప్పు చలనం వుండటంలేదు.

పైగా వార్తలోని వాస్తవాలను గమనించవలసిందిపోయి విలేఖరులను తప్పుపట్టడం, అలివైతే దావవాదడం పరిపాటయిపోయింది. మరీ అధికారుల బరితెగింపుకు అడ్డేలేదు. గతవారం జమీన్‌రైతులో ప్రెజరీ అవినీతిభాగోతాలను ప్రచురిస్తే, ఆ అధికారిణి పోలీసు సూపరింటెండెంట్ దగ్గరకు పోయిందట- సంపాదకుణ్ణి అరెస్టుచేసి, అంటూరాగెల్ చేయమనిఅడిగిందట! ఆయనేదో అమెకే

—కొరవ 10వ పేజీలో

# జమీన్‌రైతు

## సజీవ దహనం

యావద్భారత జాతి సిగ్గుతో తల వంచుకునేలా చేసింది రూప్‌కన్వర్ సతీ సహగమన సంఘటన. శతాబ్దా క్రింద సజీవంగా పూడ్చిపెట్టబడిన ఈ ఘోర కిరాతక సాంఘిక దురాచారం, సమాధి రాళ్లు పెకలించుకుని వెలికి వచ్చింది; నాగరికతను, మానవత్వాన్ని అవహేళనచేస్తూ ఒక నిండుప్రాణాన్ని కసిగా నమిలివేసింది; ఆధునిక భారత చరిత్రపుటలను మలినం చేసింది.

సతీ సహగమనమంటే సజీవ దహనం తప్ప వేరుకాదు. మామూలుగా స్మశానంలో శవాలు కాల్చేదృశ్యం చూడడమే దుర్భరం; ఒకరి శవంపై వేరొక బ్రతికున్న అమాయకపు ఆడపిల్లను కట్టిపడేసి కాల్చడమంటే ఆ దృశ్యం ఎంత బీభత్సంగా వుంటుందో ఊహకే అందని విషయం; ఒక నిర్భాగ్య యువతి ఒళ్లంతా మంటలు చుట్టుముట్టి, బాధతో కేకలు వేస్తుంటే, రక్షించండని ఆర్తనాదాలు చేస్తుంటే, అవి విన్పడనట్టే నటిస్తూ, ఆమె క్రిందకి దిగి పారిపోకుండా కత్తులతో పహరాకాస్తూ, భక్తిగీతాలు పాడుతూ, వందలాది కిరాతకులు చితిచుట్టూచేరి కేరింతలు కొట్టారంటే; వారిని కత్తికొక కండగా నరికినా పాపం లేదన్పిస్తుంది. ఎంత బండరాతి గుండె అయినా, ఈ దృశ్యం తలచుకుంటేనే ఆవేదనతో మండిపడుతుంది.

రూప్‌కన్వర్ చదువుకున్న యువతి. ఆమె పెళ్లి ఫోటోలే ఆమె ఆధునికతను చాటిచెప్తున్నాయి. ఆమె తండ్రి ఒక మోస్తరు సంపన్నుడు; మామ స్కూలు టీచరు. దేవరాల గ్రామం ఎక్కడో మారుమూలలేదు. రాష్ట్రరాజధానికి సమీపంలోనేవుంది. ఈ వాతావరణంలో పెరిగిన యువతి స్వచ్ఛందంగా చావు కోరుకుందంటే, అదీ సతిద్వారా అంటే నమ్మడం కష్టం. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎంత బుకాయించినా ఇది బలవన్మరణమే!

చేసిన నికృష్టం చాలక, దీన్ని పవిత్రకార్యంగా భావించి ఆదుర్మార్గులు పూజలు, పునస్కారాలు చేస్తున్నారు. దాదాపు ఐదు లక్షల మంది మతమూఢులు రూప్‌కన్వర్ చితిని సందర్శించి భక్తితో ప్రణమిల్లారట. 30 లక్షలకు పైగా నిధులు పోగుచేసి దేవాలయం కూడా కడ్తున్నారట. దేశం యావత్తు ముక్తకంఠంతో నిరసిస్తున్నా వీరి కసాయి గుండెలలో చలనం కలగడం లేదంటే, మతం మత్తు వారికెంత తలకెక్కివుందో చెప్పకనే అర్థమౌతుంది బి జె పి, లోక్‌దళ్, కాంగ్రెస్, జనతాపార్టీ నాయకులు కొందరు సిగ్గులేకుండా ఈ సంఘటనను సమర్థించారు.

రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో నిర్బాధ్యతగా వ్యవహరించింది. సతిని నివారించలేకపోతే పోయారు, కనీసం చునారి ఉత్సవాన్నికూడా ఆపలేకపోయారు. ప్రధాని జోక్యం చేసుకునేంతవరకు రూప్‌కన్వర్ బంధువులను అరెస్ట్ చేయలేకపోయారు. ఈ అలసత్వాన్ని ఆసరాగా తీసుకుని దేవరాల గ్రామస్తులు సతి మహత్తరమైన దైవకార్యంగా చిత్రించి, ప్రజలలో భాందసత్వాన్ని రెచ్చగొట్టారు. రూప్‌కన్వర్‌ను దేవతగా ప్రచారం చేసి, ఫోటోలు అమ్మి లక్షలు ఆర్జించారు. ఆమె ఇంటిని మ్యూజియంగా మార్చివేశారు. మొత్తం గ్రామాన్నే యాత్రాస్థలంగా తీర్చిదిద్దుతున్నారు.

మొత్తంమీద ఈ దుర్మార్గ, కిరాతక, ఆటవిక సంఘటన ప్రపంచం ముందు భారతీయులు తల ఎత్తుకోనివ్వకుండా చేసింది. చదువు సంధ్యలేని రోజుల్లోనే రాజారామ్మోహనరాయ్‌వంటి సంస్కర్తలు ప్రజలలో మార్పు తేగల్గినా; ఇంత ఆధునికతను సంతరించుకున్న మనం, మన ప్రభుత్వాలు, మన మేధావులు ఒక ఆడపిల్ల బలిదానాన్ని నిస్సహాయంగా చూస్తూ వుండిపోవలసివచ్చింది. ఇప్పటికైనా నాగరికతను వాంఛించే ప్రతి భారతీయుడూ ఈ సంఘటనను ఖండించాలి; ఈ అంటువ్యాధి ఇతరులకు ప్రాకి మరింతమంది సోదరీమణులు ఆహుతి కాకుండా ఆపాలి. ఈ కృషిలో ఏ ప్రభుత్వం, ఏమాత్రం అలసత్వం వహించినా, చరిత్ర క్షమించదు.

# జమీన్ రైతు

8.10.1937

**కాట్లివాలా అరెస్టు**

కోంజాయి పోషలిస్టు నాయకులగు యస్ యస్ కాట్లివాలాగారు హిందూదేశంలో సంచారము చేసి దాదాపు 340 ఉపన్యాసాలిచ్చారు. గతనెల 3 తేది వెంకటగిరిలో ఒసంగిన ఉపన్యాసం అభ్యంతరకరంగా వుందని వీరు తలచేర్విలో వుండగా 3 తేదిన అరెస్టుచేసి 4 తేదిన నెల్లూరకు కొనివచ్చిరి నెల్లూరు స్పెషలు ఫస్టు క్లాసు మాజిస్ట్రేటు కోర్టులో 7 తేది విచారణ జరగనున్నది. నేరం-124 ఎ.పి. ప్రకారం రాజద్రోహకరంగా ఉపన్యసించాడని.

**నెల్లూరు ముచ్చట్లు**

(విమర్శకుడు)

గోపాలయ్య పెండ్లి

బెజవాడ గోపాలరెడ్డిగారికి ఈక్కవరపు రామిరెడ్డిగారి ద్వితీయ పుత్రిక చిరంజీవి కాంతమ్మగారినిచ్చి వివాహం చేస్తారనీ, జనుల ఏప్రిలు ప్రాంతంలో ముహూర్త నిర్ణయమని వాయిగారోట్లు వార్తలు.

**కనిగిరి తహసీల్‌దార్ ప్రమోషను:**

కనిగిరిలో ఏకచ్ఛత్రాధిపత్యంగా తహసీలుదారు గిరీ వెలిగించిన గోవిందరాజులనాయుడుగారిని కావలి సబ్ మాజిస్ట్రేటుగా ప్రమోట్ చేశారట, వారి స్థానే గంగపతినాయుడుగారిని కనిగిరి రాజ్యానికి వేశారు.

ఏ సు గ ప తి నాయుడుగారూ! రాపూరు ఎలక్షన్‌లో చూపిన విశ్వరూపం "దూరోన్మంగారి వనర్చుక్షః"

## 50 ఏళ్ల క్రితం ఈవారం

ఆకసైనా ఉప్పుబరచండి మహాశయా! పబ్లికు కోర్టులోన:

ఓ సబ్ మాజిస్ట్రేటుగారూ! తమ కేమో న్యాయస్థలని పబ్లిక్ అంటున్నదిగాని పబ్లిక్ కోర్టులో ఆ చుట్టల కాల్చడమేంది? ఆ బండబూతుల పంచాంగమేంది?

**నెల్లూరు వార్తలు**

మునిలాల్‌మీద

డిప్టీసూపరెంటు మునిలాల్‌మీద నవాబుపేట నెం. 554 రు కానిస్టేబిల్ 24.9.37 తేది తన్ను మునిలాల్ తిట్టినాడని పిటీషన్ పెట్టారట అత్యున్ H. C. 30 కానిస్టేబిల్ హనుమంతరావు. నెం 303. 354 రు కానిస్టేబిళ్ళు. సాక్ష్యులు ఆకాసెప్పక్షగు సముఖంలో వున్నారట ఆ పిటీషనుమీద యూ దిప్టీ సూపరెంటే విచారించారట ఆ సాక్షులు తిట్టిందినిజమేనని చెప్పారట అన్నారు నూతకేంటుగారి విచారణలో వుంది. ఏం చేస్తారో?

**వెంకటగిరి కేసు**

వెంకటగిరితాలూకా నాయుడుపేటవర్గ యారసిరి ఆడివిని ఎస్టేటువారు ఒక కంట్రాక్టరుకు అమ్మినారు. ఆ కంట్రాక్టరు గుమస్తా ఆర్ధుల పెంచెంగారెడ్డి వగైరా 14 మంది మీద క్రిమినల్ కేసుతెచ్చారు సూళూరుపేట సబ్ మేజిస్ట్రేటు వద్ద.

జనవరి ఆఖర్న రైతులంతావచ్చి కంట్రాక్టరువిచ్చిన ఆడవిలో 10 బండ్ల కట్టె- 100 బండ్ల కంప కొడుగులు కొట్టినారని కేసు.

29.9.37 తేది జడ్జిమెంటు-రైతులు హక్కు అనాది అని ఋజువు చేశారని, రాజాగారు ఋజువు చేయలేదని, ఋజువుగూడా సరిగా లేదని, కేసు కొట్టివేసినారు.

## రైళ్ళు తగలబెడితే విప్లవం వస్తుందా?

రైలింజనుకు రాడికల్స్ నిప్పు అనే వార్త ఈమధ్య ఒక దినపత్రికలోచూచి, ఆశ్చర్యపోయాను. ఆవేదన చెందాను. అసలు రాడికల్స్ లక్ష్యం ఏమిటి? ఏమి సాధించాలని వాళ్ళు ఇట్లాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారు? మొన్న జరిగిన నష్టం కొద్దిలో తప్పిపోయింది లేకుంటే రైల్వేకు ఎంత ఘోరప్రమాదం జరిగేదో! రైళ్ళు బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలవంటి ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడమే ఈ రాడికల్స్ ధ్యేయమా? ఇదే నిజమైతే రాడికల్స్ మని చెప్పుకుంటూ అకృత్యాలను పాల్పడుతున్న వారికి ప్రజల సహాయ సహకారాలు యేమాత్రం లభించవు.

ప్రజలు, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కలసికట్టుగా ఇలాంటివి మొగ్గలోనే త్రుంచివేయాలి

నెల్లూరు — టి. వనమాలి

### పంచాయతీ రోడ్డు పరమ నికృష్టం

కొడవలూరు మండలంలో నార్తురాజుపాలెం గ్రామంలోని పంచాయితీ రోడ్డు మరీ అధ్వాన్నంగావుంది దీన్ని రిపేరు చేయించి ఎంతకాలం అయిందో? వర్షం నీరు, మురుగునీరు రోడ్డుమీద నిలిచిపోయి ప్రజలకు చాలా ఇబ్బందిగావుంది. బడికిపోయే చిన్న పిల్లకాయలు బురదలో జారిపడిపోతున్నారు. గ్రామంలోని పడమటి వీధిరోడ్డు మరీ ఘోరాలంగావున్నది. ఈ వీధిలో కొళాయిలుకూడాలేవు. ఇందాయితీవారు మా గోడు పట్టించుకోరా?

నార్తురాజుపాలెం - కెవి నాగేశ్వరరావు

### నైతిక హక్కు లేదు

ప్రతిపక్షాలు నిరాహారాలు మాని, తెలుగుదేశ ప్రభుత్వం గద్దెదిగాలి. మధ్యంతర ఎన్నికలు రావాలి. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాలి అని ఆవేశంగా కలవరిస్తున్నాయి, ప్రచారాలు చేస్తున్నాయి. అట్టా ప్రచారం చెయ్యడానికి ప్రతిపక్షంలో ఏ ఒక్కరికి నైతికహక్కులేదు. రాజీవ్ గాంధీని 70 కోట్లమంది భారతప్రజలు తమ ప్రియతమ నాయకునిగా ఎన్నుకున్నారేగానీ ఆయన ప్రజల మద్దతు లేకుండా ప్రధాని కాలేదుగదా! ప్రజలు పొమ్మంటేనే పోతాను అని చెప్పే ముఖ్యమంత్రులు ప్రధాని మాత్రం ఎందుకుగద్దె దిగిపొమ్మని కోరాలి? ఇతర ఏ రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రులుగాని, మంత్రులుగానీ ప్రధానిని ఆవేశంగా విమర్శించటం లేదు మన రాష్ట్రంలోనే కనిపిస్తున్నది ధోరణి. ఇది సమంజసంకాదు.

కావలి — -ఇ. పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్త

### పోస్టుమన్ లేక మూడురోజుల కొకసారే!

మా ఊళ్ళో "పోస్టు" అనే పోస్టుమన్ లేక మూడురోజుల కొకసారి మాత్రమే వినిపిస్తుంది మా పూసమరుపూరు; పొదలకూరు మండలంలో మా గ్రామం మెయిన్‌రోడ్డుకో నేవుంది. అయినా తపాలా సౌకర్యం అధ్వాన్నంగా వుంది. రెండు మూడురోజుల కొకసారి మాత్రమే మాకు టపాలిస్తున్నది దీనివల్ల ఇంటర్వ్యూలు కూడా సమయానికి అందక ఉద్యోగాలు కోల్పోవలసి వస్తున్నది. కారణం అడిగితే సైకిలు బస్సులు సరిగా లేదంటాడు పోస్టుమన్ తన స్వంత ఖర్చుతో పొదలకూరు పోయి పోస్టు తేవాలి! పోస్టుమెన్ జీతంలో రోజూ మూడురూపాయలు ఖర్చు పెట్టడం సాధ్యమా? మెయిన్ రోడ్డుకే వున్న గ్రామానికి ఈ విధంగా తపాలా, బస్సుసౌకర్యం కలిగించకపోవడం అధికార నిర్లక్ష్యంకాదా? వెంటనే పోస్టల్ సూపర్నెంటుగారు తగు చర్యలు తీసుకోవాలి

మరుపూరు — -ఎం. శ్రీనివాసరావు

—కొరవ 10వ పేజీలో

# కుందేళ్ల పెంపకం

## గృహిణులే నిర్వహించదగిన సరదావ్యాపకం- గణనీయమైన లాభాలార్జించే మంచివ్యాపారం!

వ్యవసాయరంగం వ్యాపారాత్మకమైన తర్వాత; కూలింటి రైతు క్రమేపి ఐట్టకట్టు ఆ సాధ్యంగా పరిణమించిన తర్వాత పెక్కు వ్యవసాయాధార వృత్తులు అభివృద్ధిచెందుతున్నాయి. వాటిలో అత్యంత లాభదాయకమైనది, నిర్వహించడానికి సులభసాధ్యమైనది కుందేళ్ళ పెంపకం రైతు ఆర్థికాభ్యున్నతికి, వల్లె సీమల ప్రగతికి ఎంతో ఉపకరించే పరిశ్రమ ఇది. కోళ్ళఫారాలవలె భారీ పెట్టుబడులు, సాంకేతిక నిపుణతతో కూడిన శ్రద్ధ ఇందులో అవసరంలేదు. విస్తారమైన స్థలం, పెద్దు తవ్వనిసరికాదు. పెరటి తోటలో కాయగూరల పెంపకం మాదిరి, సరదాగా, ఒక హాబీవలె నిర్వహించడానికికూడా వీలుండడం దీని ప్రత్యేకత.

కుందేళ్ళ పెంపకం ప్రధానంగా రెండు రకాలు. ఒకటి- మాంసం కోసం పెంచేవి; రెండు ఉన్నికోసం పెంచేవి. ఈరెండింటిలో నూ పలు జాతులున్నాయి. న్యూజిలాండ్ వైట్, సోవియట్ చించిల్లా, గ్రేజయింట్, బ్లాక్ బ్రౌన్ రకంలోనూ ప్రధానంగా మాంసం కోసం పెంచుతున్నారు. ఉన్నికోసం సోవియట్ అంగోరా, జర్మన్ అంగోరా రకాలు ప్రచారంలో వున్నాయి.

కుందేళ్ళలో ఆడదాన్ని, 'డూ' అని, మగపిల్లను 'బక్' అని పిలుస్తారు, పిల్లల పేరు కిన్నిలు. 8 నుంచి 10 వారాల వయస్సుకల్గి, మాంసంకోసం అమ్మకానికి సిద్ధంగా వున్న కుందేళ్ళను 'ప్రయర్' అంటారు.

కుందేళ్ళ పెంపకానికి భారీఏర్పాట్లు అవసరంలేదు. మామూలు తీగెలా అల్లిన (కేజెస్) గూడు చాలు. ఆడకుందేలుకు 3 అడుగుల పొడవు, రెండున్నర అడుగుల వెడల్పు, ఒకటిన్నర అడుగు ఎత్తు వుండే పెట్టెలు సరిపోతాయి. మగకుందేలైతే ఒకటిన్నర అడుగు పొడవు చాలు. ఇవి లేకుండా కొట్టాలలో మామూలు పెద్దలోకూడా కుందేళ్లు పెంచవచ్చు.


కుందేలు పిల్లల సంఖ్యను అతి త్వరగా పెంచుకుంటూపోవచ్చు సాధారణంగా 10 ఆడ, రెండు మగకుందేళ్లతో పెంపకం ప్రారంభిస్తారు. ఏడాది తిరిగే సరికి వాటి సంఖ్య 60 వరకు పెరుగుతుంది అంటే ఐదింతల వృద్ధి! ఒక్కొక్క ఈతలో ఆడకుందేలు మూడు నుంచి 12 పిల్లల వరకు ఈనుతుంది అరునెలల వయస్సున్న ఆడకుందేలును మగకుందేలుతో జతచేస్తారు. మిడిసి ఎండలుకాసే మే, జూన్ వంటి నెలలు తప్ప, ఎప్పుడైనా ఈ జత కట్టడం అనుమతించవచ్చు. జత చేసిన తర్వాత 28 నుంచి 32 రోజులలో ఈనుతుంది. పిల్లలు వారం రోజులవరకు కళ్ళు తెరిచి చూడలేవు ఆ వారం దినాలూ వాటిచేత తల్లిదగ్గర మనమే రోజుకు మూడు సార్లు పాలు తాగించాలి. ఆ తర్వాత మరొక రెండు వారాలు అవి తల్లి పాలమీదనే ఆధారపడతాయి. మొదటివారం మాత్రం తల్లి వున్న కేజ్‌లో నెస్టుబాక్సు పెట్టి, తర్వాత తీసివేయాలి! 4 నుంచి 6 వారాలలోపుగా తల్లినుంచి పిల్లలను వేరుచేయాలి!

ఈ పిల్లలు మూడునెలల వయసుతో

—కొరవ 8 వ పేజీలో



కళ్ళకింపుగా కనిపిస్తున్న కుందేలు కుటుంబం



ఉన్నినిచ్చే రష్యన్ అంగోరాకుందేలు

# కరెంట్ బిల్లుల వసూలులో ప్రాణాలుతోడేయబోతున్నారు!

కొండనాలుకకు మందు పెట్టబోయి, ఉన్న నాలుకను ఊడగొట్టారంటారే- అట్లావుంది, విద్యుత్‌బోర్డు నిర్వాహం! టౌనులో కరెంటు ఛార్జీల వసూలుకోసం వారు ప్రకటించిన నూతన విధానం వినియోగదారులను మరింత కష్టాలలోకి, నష్టాలలోకి నెట్టబోతూంది.

విద్యుత్‌బోర్డు సిబ్బంది నెలనెలా బిల్లులు సక్రమంగా వసూలు చేయలేకపోవడంతో అమర్త్య స్లాబ్ పద్ధతిపెట్టి కార్డులు ప్రవేశపెట్టారు. అందులోనూ వసూలు జరగకపోవడంతో, ఆ బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. నిజానికి బోర్డు ఉద్యోగస్తులకంటె ప్రైవేటు సిబ్బందే నయం ఇటువంటి పనులకు. అయితే ఆ ప్రైవేటు సంస్థ కేవలం వ్యాపారం తప్ప, వినియోగదారుల ప్రయోజనాలు పట్టించుకోకపోతే ఏమి జరుగుతుందో ఇప్పుడు నెల్లూరు కరెంటు వినియోగదారులు అనుభవించబోతున్నారు.

టౌనులో బిల్లుల వసూలు కాంట్రాక్టు "నెల్లూరు జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ" అనే సంస్థ సంపాదించిందట. ఇటువంటి వాణిజ్య సేవాసంస్థ నెల్లూరులో వుందన్న విషయం అప్పుడప్పుడు పత్రికలలో చదవడం తప్ప, కంటితో చూసి ఎరగము. వారు బిల్లుల వసూలుకు ఏడంటే ఏడుగురు ఏజంట్లను నియమించారు. వీరు అక్కడక్కడా సెంటర్లలో కూర్చుని బిల్లులు వసూలు చేస్తారట

3 లక్షల జనాభా గల్గిన టౌనులో సర్వీసు కనెక్షన్లు కనీసం పాతికవేలు దాటుతాయి. 40 చదరపు కిలోమీటర్ల వైశాల్యంగల టౌను మనది. ఈ ప్రకారం ఒక్కొక్క ఏజెంటు దాదాపు 6 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సరాసరి 4 వేల మంది వినియోగదారులనుంచి డబ్బు దండాలి, అదీ 14 తేది లోపలేనట! ఆ గడువు దాటితే పెనాల్టీల గుదిబండలు మెడకు కడ్తారు. సాధారణంగా మనలో అధికభాగం గడువు తేది దగ్గర పడిన తర్వాతకాని ఇటువంటి బిల్లులు కట్టము. చివరి తేది అందరూ ఒక్కసారి ఏజెంటు దగ్గరకు పోతే ఆ రద్దీ ఎంత ముమ్మరంగా వుంటుందో ఊహించుకోవచ్చు.

రోటరీ లయన్స్‌వంటి సేవాసంస్థలకు ఈ బాధ్యత అప్పగించి; పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువకులకు పాక్షిక ఉపాధి కల్పించడానికి విద్యుత్ బోర్డు ఈ విధానం ప్రవేశపెట్టింది. కానీ దానితో వ్యాపారం చేసి, లాభాలార్జించడం ధ్యేయంగా పెట్టుకున్న సంస్థలకు అప్పచెప్తే ఎట్లా? ఇంతపెద్ద టౌనుకు ఏడుగురు ఏజెంట్లు ఎట్లాసరిపోతారనిభావిస్తున్నారు? వార్డుకు కనీసం ముగ్గురైనా కావాలి. పరిస్థితులలో అధమపక్షం ఒక్కరైనా పెట్టకపోతే ఎట్లా? వందలు, వేల సంఖ్యలో వినియోగదారులు, ఎన్ని గంటలని క్యూలలో నిలబడాలి?

విద్యుత్‌బోర్డు తమకు బాధ్యత లేదని చేతులు దులుపుకోకుండా, ప్రైవేటు సంస్థలవల్ల ప్రజలకు కల్గే కష్టనష్టాలనూ విచారించి, సరిదిద్దడం అవసరం. లేకుంటే వినియోగదారుల పని పెనం మీదనుంచి పొయ్యిలోకి పడినట్లవుతుంది.

## నెల్లూరు సంగతులు

### జాతీయ సమైక్యత శిబిరం

భారత స్కౌట్సు మరియు గైడ్సువారు ఇటీవల జాతీయ సమైక్యత శిబిరం నిర్వహించారు. శిబిరంలో 160 మంది బాలబాలికలు పాల్గొన్నారు. శిబిరం ముగింపు సభలో పాల్గొన్న జి. ప్ర. ప. ఛైర్మన్ శ్రీ తేగా నారసింహారెడ్డి బాలబాలికలలో క్రమశిక్షణ ఆవశ్యకతను గురించి స్కౌట్లు, గైడ్లకు ఉద్బోధించారు. శిబిరం అధికారి శ్రీ సి. హెచ్. సి. రమణయ్య శిక్షణ కార్యక్రమాన్ని వివరించారు.

### శోభానటరాజన్ నాట్యప్రదర్శన

కళాప్రియ సాంస్కృతిక సంస్థ మహిళావిభాగంవారు మొన్న విజయదశమినాడు కస్తూరిబా కళాక్షేత్రంలో ప్రముఖ నర్తకి శోభానటరాజన్ భరత

—కొరవ 11 వ పేజీలో

# ముత్యాలనుంచి పుట్టిన ముస్తాపురం గ్రామాలు

ముస్తాపురములు ఆత్మకూరు తాలూకాలో మూడున్నవి. 1) కావలి ముస్తాపురం: సంగం కలిగిరి మార్గంలో కావలి తాలూకాకు సమీపంలోవుండుటవల్ల భేదం కనుపించుటకు కావలి ముస్తాపురమని పిలుస్తారు. 2) ఆత్మకూరు అనుమసముద్రం మార్గంలో మరొక ముస్తాపురం వుంది. దీనిని విశేషరహితంగా ముస్తాపురమనిపిలుస్తారు. 3) ఆత్మకూరు సోమశిల మార్గంలో మందాలపల్లి సమీపాన ఆత్మకూరు చెరువుకు పడమటి భాగంగా మరొక ముస్తాపురం వుంది 4) కోవూరు తాలూకాలో ముక్తాపురం వుంది. ఈ ముస్తాపురములు, ముక్తాపురము, ముక్తాపురమునుండి ముస్తాపురములుగా, ముక్తాపురముగా రూపు దాల్చాయి.

ముక్తాఫలములంటే ముత్యములు. ఇవి ముత్యములపేరిట ఏర్పడిన పూర్తి ముక్తాఫలమునకు ఆధారంగా అనంతసాగరం చెరువు అలుగు దగ్గరి శాసనం ప్రస్తావించవచ్చు.

శా. శ. 1550 (క్రీ. శ. 1628)లో వెలుగోటి తిమ్మానాయని భార్య అనంతసాగరం చెరువుకు అలుగు కట్టించింది. ఆ శాసన భావం-

## ఊరు-పేరు

వావింటపర్తి కృష్ణరావు

"ముప్పింతం రంగప్పనాయనివారి పుత్రియైన వెలుగోటి కొమార తిమ్మానాయనివారికి ధర్మదేవియైన వెంకటపతినాయక ముక్తాఫలమ్ము అయిన రఘునతమ్మగారు అనంతసాగర మహా అగ్రహార మందలి చెరువు కాలువ కట్టించినవుంతగాను ముస్తాపురము సందున మునుపు అలుగుకట్టి చేయించి, ముప్పది

-కొరవ 11వ పేజీలో

# పట్టాల లెక్కలకోసం పేదల కడుపు కొట్టాలా?

అంకెల గారడీ చేయడంలో, అభివృద్ధి కార్యక్రమాలను మసిబూసి మారేడు కాయలుగా చేసి చూపించడంలో రెవిన్యూ అధికారుల ప్రతిభ అనన్య సామాన్యం. అందుకు వారిని అభినందించాలి కదా! అంతే గాని మాయలకు, గారడీలకు పేదలను బలిపశువులుగా వాడుకోవడాన్ని కూడా వెనకేసుకురావడం తమ క్షమించరాని నేరం! అటువంటి కథ ఒకటి రావలి తాలూకా మనుబోలులో జరిగింది. వినండి!

1984లో 498 మంది హరిజన గిరిజనులకు 26 అంకణాల లెక్కన ఇళ్ళ స్థలాలు పంచారట. వారిలో కొందరు ఇళ్ళుకూడా కట్టారట. ఈలోగా ఈ స్థలం రైతులు తమకిచ్చిన నష్టపరిహారం చాలదని కోర్టుకు వెళ్లారట. దానితో ప్రభుత్వం ఆ స్థలంలో రోడ్లు నీళ్ళవంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించకుండా నిలిపివేశారట. తర్వాత కొత్తగా ఎవ్వరూ ఇళ్ళు కట్టుకోలేదు. వేసిన పూరిగుడిసెలు కూడా తుఫానుకు నేలమట్టమవడంతో తక్కిన వారు వెళ్ళిపోయారట. అప్పటినుంచి ఆ స్థలం ఖాళీగా పడివున్నాయి.

మొన్న ఆగష్టు 15 తేదీ తెలుగు మంత్రి సమక్షంలో వేలాది పట్టాలు పంచుతామని మంత్రిగారు అక్కడున్న చోటకు కట్టాలకే ఎన్నికలకైనా వ్రాసి పంచుతారుగాని, భూమి ఇవ్వడం ముఖ్యం కాదా తయారుచేసిరి కాదుగదా! అందు

### జిల్లా వార్తలు

కని ఎక్కడ వెతికేవాలి. ఇళ్ళస్థలాలకి పొలం అని అట్టిపెట్టుకుని కూడా ఎన్ని అధికారులకు మెరుపులా ఆలోచన తట్టింది. అంతే, ఈ 498 మందికిచ్చిన స్థలాన్ని రెండు ముక్కలుగా విడగొట్టి, 13 అంకణాలుగా మరొక 498మందికి పట్టాలువ్రాసి, ఘనంగా ప్రకటించు కున్నారు – కొత్తవారికి స్థలాలిచ్చామని! ఇదేమి అన్యాయం మహాప్రభో అని ఆ పేదలు మొత్తుకుంటే, దిక్కున్నచోట చెప్పుకోమని రకరకంగా బెదిరించారట. దానికి హైకోర్టే దిక్కుగా కనిపించింది. పోయి స్టే తెచ్చుకున్నారు.

మంత్రుల ప్రీత్యర్థం పేదల కడుపు కొట్టాలా? ఇదేమి న్యాయమండీ!

**పిగిలాంబడి సమస్యలు**

బాలాయపల్లె మండలంలోని పిగిలాం గ్రామంలో ఒక హైస్కూలు వుంది. పేరుకుమాత్రమే అది హైస్కూలు; సౌకర్యాల విషయంలో ఎలిమెంటరీ స్కూలు కంటే అధ్వాన్నంగా వుందట; పిల్లలతో పాటు ఆ ఊర్లో వారు కూడా నేలమీద కూర్చునే పాఠాలు చెప్తున్నారట; హైస్కూలు ఏర్పాటుచేసి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ అందులో వుండేది నలుగురు టీచర్లేనట: హిందీకి, లెక్కలకు టీచర్లులేరు, పదోతరగతి విద్యార్థులకుకూడా హిందీలో ఆ.ఆ. లు రావట. ఉన్న టీచర్లుకూడా సక్రమంగా బడికి

–కొరవ 12వ పేజీలో

## తెక్చరర్లు లేనప్పుడు కాలేజి దండగకాదా?

మనం ఇరవై ఒకటో శతాబ్దానికి చేరువ కాబోతున్నా మన విద్యాలయాలు ఇంకా గురుకులాశ్రమాలగానే వున్నాయనడానికి ఒక ఉదాహరణ గూడూరు ఎస్. కె. ఆర్. కాలేజి. గూడూరు పదకొండు వందల మంది విద్యార్థులున్న ఈ కళాశాలలో

### గూడూరు వార్తలు

పదిమంది లెక్చరర్లు, ఒక లైబ్రేరియన్ పోస్టు ఎప్పటినుంచో భర్తీకాకుండా దిక్కు దిక్కు మంటూ ఖాళీగా పడివున్నాయి. కెమిస్ట్రీ ప్రయోగశాల నిర్మాణం ప్రారంభించి ఏండ్లు పూండ్లు గడిచినా ఇప్పటికీ కట్టడం పూర్తికాలేదు. అసలు ఈ కాలేజి ప్రాంతం మున్సిపాలిటీకి చెందిందా? లేక పంచాయితీకి చెందిందా అని సందేహం కలుగుతుంది. త్రాగేనీరు మున్సిపాల్టీ సరఫరాచేస్తుంది కాబట్టి సిబ్బంది దగ్గర వృత్తి పన్ను మున్సిపాల్టీ వాళ్ళు వసూలుచేస్తున్నారు. అయితే రహదారి సంగతి, కరెంటు సరఫరా అవకతవకల సంగతి తమకు తెలియదని, పంచాయితీవారి నడగమని అంటున్నారట. ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికార్ల దృష్టికి తెచ్చినా విన్నపాలు బుట్టదాఖలా అవుతున్నాయే తప్ప పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విద్యార్థులు సిబ్బంది వాపోతున్నారు.

–కొరవ 8వ పేజీలో

## పినాకిని తీరం

**మంత్రి బెదిరింపు; భంగపాటు!**

రామాంజనేయ యుద్ధం నెల్లూరుపై కొనసాగుతున్నదని ఇది వ్రాసే సమయానికి తెలుస్తున్న వార్త. ఆయన కోపంతో మంత్రి ఆశ్వనీకి చేసినట్లు ఇష్టానికి శ్రీనివాసులురెడ్డిని తిరిగిన వారెవరూ కలలో కూడా అనుకొని వుండరు. "తలకోసి చేతిలో పెడతాను, ప్రాణాన్ని తీసంగా అర్పిస్తాను, రక్తాన్ని ధారపోస్తాను. ఎన్ని అవమానాలనైనా దిగమ్రింగుతాను" అని మంత్రిత్వాన్ని మాత్రం తానుగా వదులుకోలేదు. శ్రీనివాసులురెడ్డికి సంబంధించిన శాశ్వత సత్యం ఇది. సంక్షోభంతో తెలుగుదేశం ప్రభుత్వము, ముఖ్యమంత్రి రామారావు తల్లక్రిందులు కాబోతున్నారు. పత్రికలద్వారా ఆగం చేసి భ్రమలు కల్పించిన శ్రీనివాసులురెడ్డి చల్లగా సర్దుకున్నారు.

బుధవారం నాడు హైదరాబాదు నగరం ఇంకా పూర్తిగా నిద్రలేవకముందే శ్రీనివాసులురెడ్డిగారు పత్రికాముఖంగా ముఖ్యమంత్రిగారికి మద్దతు ప్రకటించారు. ఇరవై రెండు గంటల్లో ఏమి జరిగిన ఆ మంత్రిగారి మనసులో ఏమి ఏర్పడినాయో, ఏమి మాటలు సంభవించాయో ఎవరికి తెలియదు. రామారావు వదిలించడం తప్ప అన్నగారికి అన్ని విధాలా సేవించడానికి శ్రీనివాసులురెడ్డి బహిరంగంగా ప్రకటించుకున్నారు. ఇప్పుడు రహస్యంగా ఆ కొరత కూడా తీర్చారేమో? లేదా నమ్మకంగా నెరవేర్చారేమో? లేకుంటే ఆ మెను వెంట తీసుకుపోవలసిన అవసరమేమిటి? రెడ్డిగారు ముఖ్యమంత్రిని సమర్థించవలసి వచ్చింది గనుక ముందుగానే పత్రికల వరకు తెలియజేయడం లేక అనిపించడం లేదా?

పత్రికలలో పెరపెరార్భాటాలతో 'తనమీద భక్తితో' విరుచుకుపడిన శ్రీనివాసులురెడ్డిని ముఖ్యమంత్రి రామారావు క్షమించి సర్దుకోవడమనేది జరిగితే అది తాత్కాలికమనే నా అభిప్రాయం. రామారావుగారు సభలు: ఆ గెండంతా

–కొరవ 10వ పేజీలో

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అగ్రికల్చరల్ ఇంజనీరు పెద్యూల్లు కులముల సేవా సహకార సంఘము, పోలీసు కాలనీ, నెల్లూరు-524 004

## టెండరు నోటీసు

నోటీసు నంబరు 16/87-88 తేది 8-10-87

ఈ దిగువ కనుపరచిన పనులకొరకు కాంట్రాక్టు పద్ధతిపై అగ్రికల్చరల్ ఇంజనీరు పెద్యూల్లు కులముల సేవా సహకార సంఘము నెల్లూరు వారికి సీలువేసిన టెండర్లు కోరడమైనది.

1) దరఖాస్తులు స్వీకరించు తేది : 20-10-87 5 గం॥ వరకు
2) టెండరు ఫారములు ఇచ్చు తేది : 23-10-87
3) టెండర్లు స్వీకరించు తేది 27-10-87 3-30 గం॥ వరకు
4) టెండర్లు తెరచు సమయము : 3-45 గంటలకు 27-10-87

| వ. నెం. | పని పేరు | టెండరు పిలువబడిన మొత్తం లక్షలలో | టెండరు షెడ్యూలు ధర & సేల్స్ టాక్సు ధర | ధరావత్తు | పనిచేయు కాంట్రాక్టరు వుండిన తరగతి వ్యవధి |
|---|---|---|---|---|---|
| 1) | అల్లూరు గ్రామమందు ప్రభుత్వ గోదాముల నిర్మాణము | ఒకలక్ష ఇరవై తొమ్మిదివేలు | 100/- + 5/- | 1940/- | మూడు 4వ తరగతి మాసాలు ఆపైన |
| 2) | నాయుడుపేట గ్రామం నందు ప్రభుత్వగోదాముల నిర్మాణము | ఒకలక్ష ఇరవై తొమ్మిదివేలు | 100/- + 5/- | 1940/- | మూడు 4వ తరగతి మాసాలు ఆపైన |
| 3) | వెంకటగిరి గ్రామమునందు ప్రభుత్వ గోదాముల నిర్మాణము | ఒకలక్ష ఇరవై తొమ్మిదివేలు | 100/- + 5/- | 1940/- | మూడు 4వ తరగతి మాసాలు ఆపైన |
| 4) | ఉదయగిరి గ్రామమునందు ప్రభుత్వగోదాముల నిర్మాణము | ఒకలక్ష ఇరవై తొమ్మిదివేలు | 100/- 5/- | 1940/- | మూడు 4వ తరగతి మాసాలు ఆపైన |
| 5) | రాపూరు గ్రామం నందు ప్రభుత్వ గోదాముల నిర్మాణము | ఒకలక్ష ఇరవై తొమ్మిదివేలు | 100/- + 5/- | 1940/- | మూడు 4వ తరగతి మాసాలు ఆపైన |

ఏ. యస్. యస్. రాజు

అగ్రికల్చరల్ ఇంజనీరు

# నెల్లూరు నుంచి విలేఖరుడు

### శ్రీనివాసులురెడ్డి

రెవిన్యూ మంత్రి శ్రీ ఎల్. శ్రీనివాసులురెడ్డి 7 తేది నెల్లూరు వచ్చారు. చిట్టిగుంటలో జూనియర్ కాలేజి ప్రారంభించి, రాత్రికి తిరిగి నటీనమేతంగా వెళ్ళారు.

ఉదయం పత్రికా విలేఖరులతో మాట్లాడారాయన. రాజకీయ వివాదానికి సంబంధించి హైదరాబాద్‌లో చెప్పిందే మళ్ళీ చెప్పారు కానీ; తాను ఎన్నడూ ఆనం రామనారాయణరెడ్డిని విమర్శించలేదని కొత్తగా చెప్పారు. వంక పచ్చి అబద్ధమైనా, ఎంత నిక్కచ్చిగా చెప్పగలరో చూడండి శ్రీనివాసులురెడ్డి!

### డి. సి. ఒ. బదిలీ

నెల్లూరు జిల్లా సహకార శాఖాధికారి శ్రీ నరసింహారెడ్డిని కడపకు బదిలీ చేశారు. కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ శ్రీ బొమ్మిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో పేచీకి దిగినందుకు, డి సి ఒ కి మంత్రి విధించిన శిక్ష ఇది.

చంద్రమోహన్‌రెడ్డి అప్రసన్నత ఫలితంగా బదిలీ అయిన అధికారులలో డి సి ఒ రెండవవారు.

### కోటలోనే అధిక అక్రమాలు

నెల్లూరు జిల్లాలో తెలుగు గ్రామీణ క్రాంతి పథం, తదితర అంశాలపై దర్యాప్తు జరుపుతున్న విజిలెన్సు అధికార్లు 'కోట' అక్రమాలకు 'కోట'గా కనిపిస్తోందని నివేదిక పంపినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ దర్యాప్తుకు సంబంధించిన ఏ విషయమూ బయటకు పొక్కరాదని ఆదేశాలున్నాయట. నివేదిక కూడా ఏరోజుకారోజు నేరుగా ముఖ్యమంత్రికి పంపాలేతప్ప, కాపీ కూడా ఎవరూ తమ దగ్గర పెట్టుకో కూడదని ఉత్తర్వులిచ్చారట. అందువల్ల జిల్లాలో కనీసం కలెక్టరుకు కూడా ఏమి జరుగుతుంది, ఏమి తేలింది తెలియకుండా ఉన్నారు.

అయితే, దర్యాప్తులో పాల్గొంటున్న కొందరు అధికారులు వ్యక్తిగతంగా వెలిబుచ్చిన అభిప్రాయాలనుబట్టి కావలి, నెల్లూరు డివిజన్లలో కంటే గూడూరు డివిజన్‌లోనే అధికంగా గోల్మాల్ వ్యవహారాలు తేల్తున్నాయని తెలుస్తోంది. అందులోనూ కోటప్రాంతం ఏటికి కేంద్రంగా వున్నదట. ఆ డివిజన్‌లో పనిచేసిన, చేస్తున్న ఇంజనీరింగు సిబ్బంది తలవూపు పస్తేనన్న శిక్షకు గురికాక తప్పదని విశ్వసనీయ వర్తమానం.

పంటలు రక్షించండి పథకంలో మాత్రం నెల్లూరు పిడబ్ల్యుడి అధికారులందరూ ఇరుక్కోవచ్చని వదంతి!

దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే వుంది. మరొక నెలకైనా పట్టవచ్చునంటున్నారు.

### కలరా

కోటలో కలరా (ఆవ్యను గ్యాస్ట్రో ఎంటిరైటస్ అనే ముద్దుపేరుతో పిలుస్తున్నారనుకోండి!) విపరీతంగావుంది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎంతోమంది ఈ మహమ్మారిబారిన పడి దావఖానాలలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులలోనే కలరా కేసులు అధికంగా కనిపిస్తున్నాయి.

గూడూరు ప్రాంతంలో ఈ వివ్యాధి ఇంతేంటా కనిపిస్తోంది. అధికారుల లెక్కకు అందాయో లేదో కాని రాష్ట్ర వంటబ్బకూడా అధికంగానే వుక్కుతున్నాయి.

అయితే పరిస్థితి ఇంత ఆందోళనకరంగా వున్నప్పటికి అధికారులలో మాత్రం చలనం లేదు. కనీసం ప్రైవేటు ఆస్పత్రులలో ఈ కేసుల విషయమై విచారణకూడా జరుపుతున్నట్లు లేదు. టీకాలు వేయకం, దాపులు ఫ్రత చరచరలవంటి పనులు వారెవ్వరో మర్చిపోయినట్లున్నారు. జనం తమ చావు తామే చావవలసినట్టుంది!

### సర్వోదయ సంక్షోభం

సర్వోదయ కాలేజి అధిపత్యంకోసం వైద్యులలోని రెండువర్గాలు జరుపుతున్న పోరాటం రావణాసురుడి కాష్టంవలె కాల్తూనేవుంది. ఎడ్యుకేషన్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ కామిరెడ్డి ఆదిశేషయ్యరెడ్డి ఒక సమావేశం ఏర్పాటుచేసి సి. సి. సుబ్బారాయుడు అనుచరులను ప్రాథమిక సభ్యత్వంనుంచి తొలగించారు. ఏ. సి. సుబ్బారాయుడు పోటీ సమావేశం జరిపి కొత్త ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేశారు. ఈ సమావేశంలో గూండాలు, కిరాయి రౌడీలు మాత్రమే పాల్గొన్నారని ప్రత్యర్థుల ఆరోపణ.

30 తేది కాలేజి ఆవరణంలో ఇరు పక్షాలూ కీచులాటకు దిగాయి. పోలీసులు వచ్చి సుబ్బారాయుడితో సహా అందర్నీ వ్యాన్ ఎక్కించి, పోలీసుస్టేషన్‌లో వుంచారు. కాలేజి తమవునే కారణంగా, తమ స్వంత మర్యాదనుకూడా పోగొట్టుకున్నారీ 'పెద్దమనుషులు'.

కాయింట్ కలెక్టర్ అందర్నీ రాయబారానికి పిలిచారట. అక్కడ సి సి ఎస్ అనుచరులు కొందరు స్వాధీనంలేని స్థితిలో కన్పించడంతో 'మీతో చెయుకాను, ఎస్ సి మాట్లాడాలి' అని కమీషనరు ఈలోగా ప్రిన్సిపల్ పోలీసు మాత్రం చూడాలని ఆదేశించారట.

ఈ దశ్యతివి లేకుండా కాలేజి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటేపోతేదా?

### స్వాతంత్ర్యయోధుల కరువు వదాన్యత

జిల్లాలోని ప్రతి స్వాతంత్ర్య సమరయోధుడు ప్రధానమంత్రి కరువుబాధితుల సహాయనిధికి పందరూపాయల చెక్కున విరాళమివ్వాలని నిశ్చయించారు. సంతసన్నతెందరో ఈ జాతీయ విపత్తుకొక కనుక సంబంధమే లేనట్లు మాటలుగట్టిగా ముడేసుకుని వున్న రోజుల్లో స్వాతంత్ర్యయోధులు ఇంత వదాన్యత ప్రదర్శించడం ప్రశంసనీయం. సంఘ కార్యదర్శి శ్రీ కె. ఎల్. నారాయణరావు అభినందనీయులు.

### పిడుగుపడి విద్యార్థి చావు

గూడూరు టౌన్‌లో 8 తేది ఉదయం ఈదూరు విజయకుమార్ (18) అనే ఇంటర్ విద్యార్థి పిడుగుపడి మలమల మాడిపోయారు. విజయకుమార్ అల్లూరు గ్రామస్తుడట. దసరా సెలవుల్లో ఖుషీగా గడపడం కోసం గూడూరులోని ఒక స్నేహితుడి ఇంటికి వచ్చాడట. 8 తేది ఉదయం ఇద్దరూ కలిసి, కొంచెం దూరంగావుండే పొలాలకు షికారుగా వెళ్ళారట. అక్కడే పిడుగుపడడం, విజయకుమార్ మాడిపోవడం క్షణాల్లో జరిగిపోయాయట. ప్రక్కనున్న స్నేహితుడు ఆ దృశ్యం చూడడంతోనే స్పృహ తప్పి పడిపోయాడట.

### సైన్సు సదస్సు

'భారత జనవిజ్ఞానయాత్ర' సందర్భంగా 'సొసైటీ ఆఫ్ సైన్స్ ఫర్ డి

—తరువాత 7వ పేజీలో

## నెల్లూరు ముచ్చట్లు

(మా విలేకరి)

స్థానిక సంస్థ … టౌన్ హాల్ రీడింగురూంలో ఒక వైద్య సదస్సు నిర్వహించింది. … గుర్తింపు పొందిన నెల్లూరు … డాక్టర్ ఎం. జగదీశ్ అధ్యక్షత వహించారు. … శ్రీ ఎం. వి. వర్మ … డాక్టర్ … రాజారెడ్డి … శ్రీ పి.వి. రావు, మునిసిపల్ స్కూలు హెడ్మాస్టర్ శ్రీ వై. శ్రీనివాసరావు, … కార్యదర్శి డాక్టర్ … కుమార్ తదితరులు మాట్లాడారు. శ్రీ వి. లావణ్యరావు స్వాగతం, డాక్టర్ ఎ. సోమశేఖర్ వందనాలు చెప్పారు.

### వైద్య ప్రదర్శన

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మున్సిపల్ టౌన్ హాల్ రీడింగురూంలో మంచి వైద్య విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించింది. ఆరోగ్యంపై ప్రజలకో … అలవర్చడం ఈ ప్రదర్శన ధ్యేయం. దాదాపు ఐదువేలమంది దీన్ని తిలకించారు.

ఉదయం ప్రదర్శనను డి.ఎం. అండ్ హెచ్.ఓ. డాక్టర్ … లాంఛనంగా ప్రారంభించారు. సాయంత్రం సభకు డాక్టర్ … శేషారెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్లు శ్రీమతి కె. రాజమ్మ, శ్రీ … సుబ్రహ్మణ్యమూర్తి, శ్రీ సి.ఆర్. రెడ్డి … తదితరులు మాట్లాడారు. … శ్రీ … శ్రీనివాసులురెడ్డి ప్రదర్శన నిర్వాహకుల కృషి ప్రశంసనీయంగా వుందని చెప్పారు.

### విద్యార్థి ప్రతిభ

ఎన్.సి.ఇ.ఆర్.టి. జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రతిభాన్వేషణ పరీక్షలో నెల్లూరు విద్యార్థి ఎం. ఎల్. ఎన్. ప్రసాద్ ఉత్తీర్ణుడైనాడు. ఈ పరీక్ష పాసైన విద్యార్థులకు ఎంత ఉన్నత విద్య చదివినా కేంద్ర ప్రభుత్వమే ఖర్చు భరిస్తుంది. కంగ్రాట్యులేషన్స్ ప్రసాద్!

### పొదుపు పత్రాలు

పొదుపు ప్రచారంలో భాగంగా పెద్ద పోస్టాఫీసులో జరిగిన కార్యక్రమంలో ఒకే రోజు 50 వేల రూపాయల విలువైన ఇందిరా వికాసపత్రాలు అమ్మారు. నెల్లూరు పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ పి. యస్. రామచంద్రమూర్తి శిబిరం ప్రారంభించారు. నేషనల్ సేవింగ్స్ స్కీం డిప్యూటీ రీజనల్ డైరెక్టర్ శ్రీ వి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా సేవింగ్స్ అధికారి శ్రీ వి. రామారావు స్వాగతం పలికారు.

### నిప్పో సభ

ఐ.ఎన్.టి.యు.సి. ఆధ్వర్యంలోని నిప్పో ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ 4వ తేది 14వ వార్షికోత్సవం జరుపుకొన్నారు. ఈ కార్మిక సంఘం అధ్యక్షుడు, ప్రస్తుత హైదరాబాదు పారిశ్రామికవేత్త శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

మాజీ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి సభకు ముఖ్య అతిథి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వెనుకబడిపోతున్నదని విమర్శించారాయన. … పెద్ద సంస్థలు జిల్లాలో తమ యూనిట్లు స్థాపించాలనుకున్నా, ప్రభుత్వ సహకారం లేక వెనుదిరిగిపోయాయని ఆరోపించారాయన!

### సాయి మండలి

సాయి భక్త మండలి సమావేశం 18 తేది సాయిబాబా మందిరంలో జరుగుతుంది. సభ్యులు తప్పనిసరిగా [illegible]

### అష్టావధానం

నెల్లూరు టౌన్ హాల్ … [illegible] … అష్టావధానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మేడసాని మోహన్ అవధాని … దాదాపు ఐదుగంటలసేపు రసవత్తరంగా జరిగింది. … 500 రూపాయల నగదు, 'అవధాన సరస్వతి' బిరుదాలతో సత్కరించారు.

### సిటిమట్టం

| | |
|---|---|
| కండలేరు జలాశయం | 16 40 అ. |
| సర్వేపల్లి | 5 80 అ. |
| నెల్లూరు చెరువు | 14.80 అ. |
| నెల్లూరు ఆనకట్టపై | 0 2 అ. |
| సర్వేపల్లి కాల్వ | 660 క్యూ. |
| జాఫర్‌సాహెబ్ కాల్వ | 574 క్యూ. |

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు (9672) | 2000.00 |
| ఐ. ఆర్. 20 | 1700.00 |
| 2508 | 1600.00 |

★

---

**In the Court of the Subordinate Judge Nandyal**

**O S 40/80 E P 3/85**

ఆంధ్రా బ్యాంకు నంద్యాల బ్రాంచి, … నంద్యాల … వర్సెస్ … ప్రతివాదులు.

పై నంబరులో … పాలూరు … రి పెద్దూర్లు … పై కోర్టువారిచే 19-10-87 తేదిన పగలు 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు కోర్టుకు హాజరై పాడుకోవచ్చును.

— షెడ్యూలు —

Immovable property over which equitable mortgage is created situate in Mitnala village Nandyal (Tq.) Nandyal sub - registration District Kurnool registration bearing the following particulars.

1) Circar Dry S No. 517 Ac. 3-96 (1 . 600 Hct.) full cist 10-65 called Dagnal chenu Anupur Dova chenu

D.Hr. value Rs. 3000/-

-T. Venkatasubbaiah setty Advocate-Nandyal.

---

**Hearty Congratulations**



Roll No. 111117

The Director, Staff and well wishers of DEEPA STUDY CIRCLE convey their Hearty Congratulations to

M.L.N. PRASAD on his splendid success in the N. T. S. Exam conducted by NCERT-NEW DELHI and qualifying for the scholarship at the National level.

They also wish him a bright future and success in all his endeavours.

Lion. D. Divakar Murthy
B.A (Hons); M.A.(B L.): (B Ed.)
Director
Deepa Study Circle
Exclusive Coaching Centre for NTSE.
Imparts both ORAL & POSTAL
21-7/c Balaji Nagar
Nellore-524 002 Ph. 3265

## కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. No. 245/83

L. F. O. S. 219/82

[illegible] -డి హో.

[illegible] -జె.డి.

– వేలం నోటీసు –

పై నం. దావాలో క్రింది షెడ్యూలు [illegible] పై కోర్టులో 30-11-87 తేదీ ఉదయం 10-30 గంటలకు [illegible] వేలం వేయబడును, [illegible]

[illegible] 1 [illegible] 68 సర్వే నం 34/1లో [illegible] 1-35 [illegible] 0 545 హెక్టార్లు [illegible] దీని విలువ రూ. 650/- [illegible] రూ. 6750/-

[illegible] 2 [illegible] 63 సర్వే నంబరు 49/1లో [illegible] 0-85 [illegible] 0 343 హెక్టార్లు [illegible] దీని విలువ రూ. 425/- [illegible] రూ. 4250/-

- [illegible] శ్రీనివాసులు [illegible] కావలి

## నెల్లూరు మోటారు యాక్సిడెంటు క్లెమ్స్ ట్రిబ్యునల్ వారి కోర్టులో

(నెల్లూరు జిల్లా [illegible])

O. P. No. 309/1987

1. K. [illegible] -పిటీషనర్లు

1. A.R. వెంకటేశ్వర్లు [illegible] -రెస్పాండెంట్లు

to

1. A. R. వెంకటేశ్వర్లు [illegible] No.12, [illegible] మద్రాసు-19-[illegible]

[illegible] 28-10-87 [illegible] 10 గంటలకు [illegible]

[illegible] రెడ్డి

[illegible]







## నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు ఐ.పి. నం. 5/86

పేరం [illegible] S/o. వెంగయ్య [illegible]

[illegible]

కౌలు వేలం ప్రకటన–

పై నంబరు ఐ పి లో [illegible] 1997వ [illegible] 1-7-87 నుండి 30-6-88 వరకు కౌలుకు తేది 23-10-87 పగలు 2 గంటలకు నెల్లూరులో ఈ ఆఫీసులో [illegible]

–వి. [illegible]రెడ్డి

అఫిషియల్ రిసీవరు - నెల్లూరు

## కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 425/87

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కావలి, [illegible] బ్రాంచి మేనేజర్–

–వాది

[illegible]రెడ్డి వగైరాలు–

–ప్రతివాదులు.

1) [illegible] S/o. [illegible]రెడ్డి 3) [illegible] S/o. [illegible] 4) [illegible] S/o. [illegible]

[illegible] 28-11-87 [illegible] 10-30 గంటలకు పై కోర్టువారి [illegible]

—యం. [illegible]

—యం. [illegible]

[illegible]-కావలి

# [illegible]రెడ్డి పద్యాలు

**అక్టోబర్ 2**

[illegible]

[illegible] మహాత్మాగాంధి

[illegible]

[illegible]

[illegible] మహాత్మాగాంధి [illegible]

[illegible]

[illegible] భాగ్యమేమి [illegible]

[illegible] దేశ స్వాతంత్ర్యమును

[illegible] తెల్లదొరల

[illegible]

[illegible] బాపు గాంధి!

**రామారావు**

[illegible]

[illegible]

[illegible]

[illegible] రామారావు [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

**మాజీమంత్రి రోశయ్య**

[illegible]

[illegible] ఎక్కడుంది?

[illegible] రోశయ్య

మాజీమంత్రి [illegible]!

**మునసబ్ కరణాలు**

[illegible]

[illegible]

[illegible] మునసబ్ కరణాలు [illegible]

[illegible] ఏమిరువిర!

**నల్లపరెడ్డి [illegible]**

[illegible]

[illegible]

[illegible]

హైదరాబాదు [illegible]

[illegible]

[illegible] నల్లపరెడ్డి [illegible]

[illegible]

[illegible]

# కుందేళ్ళు

(4 వ పేజి తరువాయి)

[illegible]

[illegible] 30 పాళ్ళు, [illegible] 70 పాళ్ళు [illegible] (50 శాతం) [illegible] (10) [illegible] (15) [illegible] (20) మినరల్ మిక్చర్ (5) [illegible] 0.7 శాతం) [illegible] 8 [illegible] 4 [illegible]

కిలో కుందేలు మాంసం 30 రూపాయలు [illegible] 100 గ్రా [illegible] 500 [illegible] 700 రూపాయ [illegible]

[illegible]

—డాక్టర్ నిమ్మగడ్డ సాంబశివరావు

[illegible]

## గూడూరు వార్తలు

(5 వ పేజి కొరవ)

### టీచర్లకు సన్మానం

[illegible] 100 [illegible]

### వెలవెలబోయిన దసరా సరదా

[illegible]

## పద్యాలు – గేయాలు

([illegible] పేజి [illegible])

రెండు [illegible]!

రెండు దేశాలు [illegible]!

[illegible]

ఈ దేహమే [illegible]!

[illegible]

రెండు [illegible]!

ఒక్క [illegible]

రెండు [illegible]!

రెండు [illegible]

రెండు [illegible]!

ఎదురుదెబ్బ,

[illegible]!

ఈ [illegible]!

ద్వైతంలో అద్వైతం

[illegible]

### పచ్చబొట్లాలు [illegible]

గూడూరు మండలంలోని [illegible] సెప్టెంబర్ 20 తేదీ [illegible] 700 [illegible] కాంగ్రెస్ (ఐ) [illegible]

### బస్సు–రైలు సమస్య

[illegible]

### చిత్రకారులు

11 [illegible] 2.20 గం. [illegible]

**అక్టోబరు తిథులు**

10 [illegible] 6.43 గం. వ.

11 [illegible] 5.50 గం. వ.

12 [illegible] 7.27 గం. వ.

13 [illegible] 8.41 గం. వ.

14 [illegible] 9.50 గం. వ.

15 [illegible] 12.00 గం. వ.

16 [illegible] 2.11 గం. వ.

–స్వయంపాకుల శ్రీనివాసులు

# అన్నీ వందరోజుల చిత్రాలే-గోపాలరెడ్డి అదృష్టం అదే!

'మ' మొదటి అక్షరంగా బాలకృష్ణతో 'మంగమ్మగారి మనవడు, ముద్దుల క్రిష్ణయ్య, మువ్వగోపాలుడు' చిత్రాలను వరుసగా నిర్మించిన భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మాత ఎస్. గోపాలరెడ్డి కార్మికశాఖ మంత్రి, అయినది, కోట రామకృష్ణది అవినాభావ సంబంధం అంటారు. ఈ విషయాలనే సెప్టెంబర్ 27 న మద్రాసు ఎగ్మోరు స్టేడియంలో దాదాపు 60 వేలమంది బాలకృష్ణ అభిమానుల సమక్షంలో జరిగిన 'మువ్వ గోపాలుడు' విజయోత్సవంలో వక్తలు పేర్కొన్నారు.

"మా హీరో బాలయ్యతో నేను నిర్మించిన మొదటిచిత్రం "మంగమ్మగారి మనవడు" 532 రోజులు, రెండవ చిత్రం 'ముద్దుల క్రిష్ణయ్య' 365 రోజులు ఆడాయి. ఈ 'మువ్వగోపాలుడు' మొదటి మూడు వారాలలోనే రజతోత్సవం నాటికి రావాల్సిన వసూళ్ళను మించి వసూళ్ళుచేసి, రికార్డులను అధిగమించింది. ఇప్పటికి 31 కేంద్రాలలో వందరోజులు దాటింది. ఇంకా ఎన్ని రోజులు ఆడుతుందో ఊహించలేనంత దిగ్విజయంగా ఆడుతుంది. ముఖ్యంగా బాలకృష్ణ నటించిన చిత్రాల్లో కెల్లా ఎక్కువ కేంద్రాలలో వందరోజులు

> మువ్వగోపాలుడు
> విజయోత్సవంలో
> అభినందన
> పరంపర

ఆడినఘనత ఈచిత్రానిది. మా బాలయ్య అన్నివిధాలా నెంబర్ వన్ కథానాయకుడు" అన్నారు నిర్మాత ఎస్. గోపాలరెడ్డి.

"బాలకృష్ణ కథానాయకుడుగా తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నట్లుగానే త్రి కానాయకుడుగా కూడా ఆ వారసత్వాన్ని పొందడానికి ఈ వేడుక లు నిదర్శనం," అని గొల్లపూడి మారుతి రావు లాంటి పేరుమోసిన రచయిత అనడం కాస్త అతిశయోక్తిగా అనిపించింది కొందరికి.

అంతకు ముందు రోజునే హిందూపురంలో ఈ చిత్రం శతదినోత్సవం జరిగినప్పుడు "బాలకృష్ణను ముఖ్యమంత్రిగా కూడా చూడాలనివుంది" అని మాజీమంత్రి, పెనుగొండ శాసనసభ్యుడు ఎస్. రామచంద్రారెడ్డి అనడం గొల్లపూడి మారుతీరావుకి స్ఫూర్తి నిచ్చి వుంటుంది.

భార్గవ్ ఆర్ట్స్ సంస్థకు ఏటా ఒక సినిమా చేసిపెడతానని బాలకృష్ణ హామీ ఇచ్చారు. ఎస్. గోపాలరెడ్డి ఇట్లాగే కలకాలం సూపర్ హిట్ చిత్రాలను నిర్మిస్తుంటారని ఆశిద్దాం.

★



'స్వయంకృషి'లో చిరంజీవి, విజయశాంతి

# కృష్ణ సినిమాలకు మళ్లీ బాలు గానం

పాతరోజులు ఇప్పుడు ఎంతో దూరంలో లేదు. కొంత కాలం క్రితం కొందరు హీరో కృష్ణ, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం మధ్య అగాధం సృష్టించారు. అప్పట్నుంచి హీరో కృష్ణ బాలుచేత తనకు పాడించడం మానేశారు. రాజ్ సీతారాంకి ప్లేబాక్ పాడే అవకాశమిచ్చారు. కాని, అతని కంఠం కృష్ణకు అనువుగాలేదని అభిమానులు, హితైషులు ఎంతో బాధపడ్డారు.

ఈమధ్య, కృష్ణ తండ్రి బాలు తండ్రి పరమపదించారు. ఆ తర్వాత ఒక రికార్డింగ్ థియేటర్‌వద్ద కృష్ణ, బాలు అనుకోకుండా తారసపడ్డారు. కృష్ణ తండ్రి ని

> త్వరలోనే
> ఆ శుభదినం

-కొరవ 11వ పేజీలో

# తారల పెళ్లిళ్లు-దాగుడుమూతలు

రహస్యం నోట్లో రహస్యం దాగదన్నారు. తార రాధ విషయంలో కూడా అదే జరిగింది. భాగ్యరాజా దగ్గర సహకార దర్శకుడుగా పనిచేసే ఒక యువకుని వివాహమాడాలని ఎంతకాలం క్రితం అనుకుందోగాని, ఆ విషయాన్ని గోప్యంగానే వుంచింది. ఆటీవల ఆ విషయాన్ని పొరపాటున తానే బయట పెట్టింది. ఒక చిత్రం ద్వితీయార్థంలో ఈమె వితంతువుగా కనిపించాలి. కాని, ఒప్పుకోలేదు. "అమూరాధలా అర్ధనగ్నంగా నటించమన్నా నటిస్తాగాని, వితంతువుగా వచ్చినా నటించను," అంది నిర్మాతతో. "అదికాదమ్మా, ముందుకథ, నీ పాత్ర గురించి తెలుసుకున్నావుకదా? ఇప్పుడు చేయనంటే ఎట్లా?" అనడిగాడు నిర్మాత. "శుభమాలని త్వరలో నేను పెళ్ళిచేసుకోబోతుంటే, వితంతువుగా ఎలా నటించనండి!" అని పుటుక్కున అనేసిందట. దాంతో అన్నివిషయాలూ బయటపడ్డాయి. "పెళ్ళి ఎప్పుడో ఇప్పుడప్పుడే చెప్పలేనుగాని, పెళ్ళయ్యాక మాత్రం సినిమాలలో నటించను" అనికూడా అందట

> మద్రాసు
> సినిమా వార్తలు

రాధ. ఇట్లా అనడం తారలందరికీ మామూలే. కొంతకాలమయ్యాక మళ్ళీ సినిమాల్లో నటించడానికి వచ్చినట్లు తిరిగొస్తారు, ఇట్లా ఎంతమంది తిరిగిరాలేదు గనుక!

మరికొందరు ముచ్చెర్ల అరుణ లాంటి తారలు తమ పెళ్ళి విషయాన్ని చెప్పకుండా దాచిపెడుతుంటారు. తమకు వివాహమైందని తెలిస్తే, ప్రజలలో తమకున్న గ్లామర్ పోతుందని వీరి భయం. అలాంటప్పుడు భర్తతో బహిరంగంగా ఔట్‌డోర్ షూటింగులకు రావడం దేనికి? అరుణ అలాగే తన 'ఆయనతో' ఒక ఔట్‌డోర్ షూటింగుకు వస్తే ఇంకో తార అడిగిందట ఆయనెవరని. "మాకు తెలిసినాయన, నాకు తోడుగా వచ్చారంతే," అందట అరుణ. "అలాగా! పరస్పరం అంత చనువుగా ఉంటే, నేనింకోలా అర్థం చేసుకున్నా." అందట ఆ తార. దాంతో అరుణకు కోపం వచ్చి, "నా పర్సనల్ విషయాలు మీకెందుకు?" అందట.

ఎంతటి తారలైనా ఎప్పుడో ఓ నాటికి వివాహమాడకతప్పదు. దానిని గోప్యంగా ఉంచినంతమాత్రాన వారికి గ్లామర్‌రాదు. జయసుధ, జయప్రదలాంటివారు పెళ్ళిళ్లు చేసుకొనికూడా నిక్షేపంగా నటిస్తున్నారు కదా!

వివాహమనే పవిత్ర బంధానికి న్యూనత కలిగించే రీతిలో ప్రవర్తిస్తేనే ప్రజల దృష్టిలో లోకువవుతారంతే.

### నెల్లూరీయుడు కోదండరామిరెడ్డి చిత్రాలు

ఎప్పుడూ బిజీగా వుండే డైరెక్టరు ఎ. కోదండరామిరెడ్డి ఈయన దర్శకత్వంలో బాలకృష్ణతో 4 చిత్రాలు, చిరంజీవితో 5 చిత్రాలు, నాగార్జునతో 2 చిత్రాలు తయారుకానున్నాయి. చిరంజీవితో "కొండవీటి దొంగ", "మరణ మృదంగం", "జేమ్స్‌బాండ్-నెంబర్ 1. టి. సుబ్బరామిరెడ్డి చిత్రం, డాక్టర్ ఎం. తిరుపతిరెడ్డిచిత్రం తయారుకానున్నాయి. బాలకృష్ణతో తేజస్వి ప్రొడక్షన్స్, తారకరామా, కె. సి. రెడ్డితో పాటు మరో ప్రముఖ నిర్మాత నిర్మించే చిత్రాలు, నాగార్జునతో శివప్రసాద్‌రెడ్డి, అన్నపూర్ణా స్టూడియోస్ చిత్రాలు త్వరలో ప్రారంభ

# పినాకినీతీరం

(1 వ పేజీ తరువాయి)

ప్రేమించి, తెన్నుగుణన్ని అభిమానించే వారికి పనిగా వలసవచ్చింది లాయిస్తారు అనిపించింది. రామారావుగారి పాపా చక్రంలో దాటా ఒక సమకాలికవైనాడు శాసనసభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు తనకుండేను ఎక్కి అది ఎక్కా రామారావు అంటు న్నారేమోనంటే అని చెప్పుకొంటారు! జరిగింది నా పూరా తప్పు తెలిసి వ్రాయుతుంటాను. ఈయనకు మంత్రిత్వం కావాలి; ఆయన ఈ రెడ్డి మంత్రిగా వుండాలి. అందువల్ల నాయకం మధ్యాంత పైస్థాయిలోంది! మహాత్ములు ఒకరో జా చూడబోయాము అనలు వరిణామం.

నేను అనలు వ్రాయదలచింది ఇది కాదు. శ్రీనివాసులురెడ్డి మరీ మరీగా పొందిన మరమిండనికి పన్నె రామభక్తి, మొన్న పత్రికలవారితో అభివర్ణించి చెప్పిన రామకర్తవ్యాన్ని చదివి పక్షము శ్రీనివాసులురెడ్డిగారు ఇంకా ఒక తంబుర, చిటికెలు చేయూని రామ దాను కీర్తనలతో పూర్ణిమికను బయలు దేరవచ్చునేమోననిపిస్తున్నది. రామదాను కొన్ని సందర్భాలలో రాముణ్ణి నిష్ఠూరంగా నెరకెట్టాను: పీయుల్ని సొమ్ము ఎవరి కావా అంటూ పాడారు. శ్రీనివాసులు రెడ్డి తాను కాముణ్ణి సహస్రనామార్చన చేస్తున్నారు. తనకు 1970 నుండి రామారావంటే పట్టరాని ప్రేమట; తన కొడుకు కోదండరాముని బొమ్మను తమ పడగగదిలో పెట్టుకొని చూచి తరిస్తుంటారట. తన అర్థాంగికి పైతం రామారావు దైవసమానులు. ఈ విధంగా ఆయన రామారావు పట్ల తమకున్న భక్తి తత్పర తను పొరాడీ భక్తిలో చెప్పుకుంటూ పోయారు. శ్రీనివాసులురెడ్డిగారు తన "శివ తీర్థాన్ని" నాదారం ఆశ్రమం లో గంధిపేట కిరికంలో కూర్చొని రామకోటి వ్రాసుకోవడమో, రామజపం చేసుకోవడమో చేయడం బాగుంటుంది!

అయినా శ్రీనివాసులురెడ్డి డబుల్ డిగ్రీ విద్యార్థియట: ఎన్నికల సమయా లలో సరిహద్దుల పేరేరాటు డిగ్రీ కూడా వ్రాయుటరేః రామారావుల లో రామారావు కంటే సీనియర్: "ఈ వయ సులో" అంటే యాభైవాడుగేళ్ళ తాను పెద్దరికాన్ని తనకు తానుగా నెత్తిన వేసు కొంటున్నాడు అంత పెద్ద శ్రీనివాసులు రెడ్డి తదనికోసం కాలిత్యానివిత్యలను కోల్పోవడం విచారకరం!

## మళ్ళీ చేరుతాడా?

## తలెత్తుకొని తిరుగుతాడా?

శ్రీనివాసులురెడ్డిగారు జివరించి రెండు వరాలు పొందారు? భంగకడి ప్రస్తుతానికి తదవి నిలుపుకున్నారు.

తన సోదరుడు చంద్రశేఖరరెడ్డిని పార్టీలో చేర్చుకోవలసిందిగా శ్రీనివాసులు రెడ్డి కోరిన కోర్కెను ముఖ్యమంత్రి గ్రాంటు చేశాడట; శ్రీనివాసులురెడ్డిగారి నతీమణి అభీష్టాన్ని మాత్రం ఆయన నెరవేర్చలేదట అంటే గంగాధరంగారిని చేర్చుకోడానికి ఆయన సమ్మతి తెలిపి నట్టు లేదు. బెదరింపుతో పొందిన రెండవ వరం- బహుశా జిల్లాలో అవినీతి విష యంలో జరుగుతున్న దర్యాప్తును నీరు కార్చడం. ఈ విషయంలో ముఖ్య మంత్రి ఏమి చెప్పారో తెలియదు కాని, ఇక్కడ తెలుగుదేశం వర్గాలలో అను కోవడం మాత్రం చివరకు దర్యాప్తు వ్యవహారం ఒక ప్రహసనం కాబోతుంది అని.

పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డిని చేర్చుకోవాలనుకొంది: కాని ఆయన చేరుతారా? చేరి సజాగునిలో తలెత్తుకొని తిరుగుతారా?

ఎన్. సి. చేరుతారో చేరరో తెలియంగా, తెలియనుంగా వ్యాఖ్యానించడం ఉచితం కాదు. కాని ఆయన స్వభావాన్ని బట్టి చేర్చుకుంటామనా లిగాని ఎగిరి గంతేసి చేరతారేమోనని పిస్తుంది. ఆయన ఇంత కాలం ఇతరపార్టీలో చేరిలోనూ దూర ముంటా చేసివున్నారంటే, కోటరు పరిస్థిన ముఖ్యమంత్రి తనకు పునః ప్రవేశం కల్పించినట్లు ప్రకటించలేకపోగా దర్యాప్తు లకు పుత్తడిచ్చింది మరొకసారి అవమా నించినా భరించి పూరుకున్నారంటే మళ్ళీ చేర్చుకుంటారేమోననే ఆశతోనే! బహుశా తమ్ముడు శ్రీనివాసులురెడ్డికూడా అటువంటి అభయాన్ని ఆయనకు చేర వేసి వుంటాడు. పైగా దర్యాప్తుల హడల్ ఒకటి వుంది! లేకుంటే ఎన్. సి. ఏనాడో కాంగ్రెస్ జండా ఎగురవేసి వుండేవాడు.

కాంగ్రెస్‌లో చేరివుండేవాడని వూహించి చెప్పేమాట కాదు. ఆయన స్వంత నోటితో చెప్పే విన్నమాటే! గతంలో తాను తెలుగుదేశాన్ని 'బోడిపార్టీ' అనలే దని ఎన్. సి. అన్నాడట. ఎవరితోనో అంటే వినదంగారు. నాతోనే స్వయంగా వుద్రేకంగా అన్నాడు- ఫోతల్! రెండు నాల్కలుండేవారికున్న అనుకూలమదే! బ్రహ్మదేవుడు అందరికీ ఒక్కముఖం, ఒక్క నోరు ఇస్తే, ఎన్.సి.కి రెండేసి ఇచ్చాడు. అవసర సమయాల్లో ఆయన ఏది తనకు లాభమనుకుంటే అది వుప యోగిస్తుంటాడు!

చంద్రశేఖరరెడ్డిని తెలుగుదేశం అధ్య క్షుడుగా రామారావుగారు మళ్ళీ చేర్చు కున్నా; చంద్రశేఖరరెడ్డి చేరినా సిగ్గు మాలినతనంగానే వుంటుంది. ఆరవై ఏళ్ల వయస్సులో చంద్రశేఖరరెడ్డి పుల్లా సిరాగా పిల్లిగంతులు వేయవలసిన అవ సరంలేదు!

నీరు

## జనవాణి

(3 వ పేజీ తరువాయి)

### లెక్కల సేకరణకు అయ్యవార్లే కావాలా?

ఉపాధ్యాయులను జనాభా లెక్కల సేకరణకు, ఎన్నికల డ్యూటీకి తప్ప ఇతర పనులకు వినియోగించరాదని కేంద్ర మానవ వనరుల శాఖ ఎల్.ఆర్. నెం. ఎఫ్/16/83/ఎస్.సి.హెచ్. తేది 9-2-83 మరియు 4-2-87 ఉత్తర్వు లలో అన్ని రాష్ట్రాలను ఆదేశించింది దానికి అనుగుణంగా మన రాష్ట్రప్రభు త్వం తమ మెమో నెం. 778/ఇఇ/1/87-1 తేది 14-3-87 లో పై ఆదేశా లను జారీచేసింది.

కానీ ప్రభుత్వం తాను యిచ్చిన తన మెమోను తానే ఉల్లంఘించేస్తూ వుండా టీచర్లను అక్టోబర్ ఒకటి నుండి పశుగణ లెక్కలు సేకరించమని ఆదేశించింది. పశువులు, కోళ్ళలెక్కల సేకరణకుకూడా అయ్యవార్లే కావాలా? అక్టోబర్ నెలంతా టీచర్లు ఈ లెక్కల సేకరణలోనే సరి పోతుంది. అక్టోబర్ 7 నుండి క్వార్టర్లీ పరీక్షలు. ఏకోపాధ్యాయ పాఠశాలల గతి ఈ నెలరోజులూ ఏమికావాలి? విద్యా బోధన కుంటుపడదా? విద్యాప్రమాణాలు తగ్గితే శిక్షలు వేస్తారు. మరి టీచర్లను విద్యాబోధనకు బదులు పశువుల లెక్కలు వ్రాయమనడం ధర్మమేనా?

విలేజ్ అసిస్టెంట్లను వి.డి.వో.లను ఈ పనికి వినియోగించుకోవచ్చు గదా! అన్నింటికి ఉపాధ్యాయులే దొరికారా? ప్రభుత్వం వెంటనే పునరాలోచించి ఈ ఉత్తర్వులను రద్దుచెయ్యాలి

నెల్లూరు -ఎం. శ్రీనివాసరావు

ఉపాధ్యక్షుడు, ఎ.పి.యు.టి.ఎఫ్. జిల్లాశాఖ,

### మోటారు షెడ్లు రౌడీ నిలయాలు

నెల్లూరుటౌనులో అనేక ప్రాంతాలలో ముఖ్యమైనకూడళ్ళలో వెలసిన మోటారు రిపేరు మెకానిక్కు షెడ్లు ధ్వనికాలుష్యం కలిగించడమేకాక, ముఖ్యంగా రౌడీలకు నిలయాలుగా తయారయినాయి. పనీపాటా లేని రౌడీమూక ఈ షెడ్లలో కూర్చొని షెడ్లో పనిచేసేవాళ్ళతో కలిసి రోడ్డు మీద పోయే ఆడవారిని వేధిస్తుంటారు. దౌర్జ న్యాలకు తలపడుతుంటారు. ఆటోనగర్ ఏర్పడినా షెడ్లను తరలించడం మాత్రం జరగలేదు. జిల్లా అధికార్లు ఈ విషయం పట్టించుకోకపోవడం శోచనీయం.

నెల్లూరు -ఆలూరి ఆత్మానందం

### సాంబమూర్తి నిర్యాణం కలచివేసింది

పండితారాధ్యుల సాంబమూర్తిగారి నిర్యాణవార్త నన్ను కలచివేసింది. నిండైన విగ్రహం, గంభీరమైన పలుకు లతో వారి హరికథాగానం శ్రోతలను ముగ్ధులనుచేసేది. త్యాగరాజోత్సవాల ద్వారా నెల్లూరీయులలో భక్తి ప్రపత్తు లను పెంచి, సంగీతాంబుధిలో ఓలలా డించిన సాంబమూర్తిగారు పరమపదిం చడం మన దురదృష్టం.

-ఎం. లక్ష్మణకుమార్‌రెడ్డి

హైదరాబాద్

## న్యూస్ పొయిట్రీ

### ఏ సి సుబ్బారెడ్డి

చెట్టంత మనిషి
కొండంత గుండె
ఒకరం కాంగ్రెస్ను
రాజకీయపు బిక్కుల్లో
ప్రముఖుడు ఏ సి
ఎందరి వారయినా
అందుగారు ఆయన్ను చూసి
మంచి హృదయమున్న
మహోన్నత వ్యక్తి
కాదని తిరగబడితే
తిరుగులేని శక్తి;
అదిగ్గండుని దివ్యస్మృతికి
అభిమానించే జనాలి
అందిస్తున్నది నివాళి!!!

### గూడూరు టవర్ క్లాక్

గూడూరు
బస్టాండు సెంటరు
రోటరీ టవరు క్లాక్
పనిచేయక నిలిచి
పోతూంటుంది; హమేషా
దాని నిస్సహాయతను జాలి
ఆక్కడి జనం చదువుతూంటారు;
తరదు తమాషా!!!

### గ్రామీణ క్రాంతి

విజయ గర్వంతో
తెలుగుదేశం రూపొందించిన
పథకం: గ్రామీణ క్రాంతి
ప్రజల ధనం నిధుల
దుర్వినియోగపు
ఆరోపణలతో అయినది;
నిరర్థకం: మిగిలింది భ్రాంతి

-వేపకొమ్మ

## తరంగాలు

(2 వ పేజీ తరువాయి)

గస్తీపెట్టి పంపిస్తున్నారు.

పత్రికలను అధికారులు ఎంత చుల కనగా తీసుకుంటున్నారో చెప్పడానికి ఇది మంచి ఉదాహరణ. పి డబ్ల్యు. డి. అధికారులకు గూడా ఈ తలబిరుసు వుండేది. మొన్న టి విజిలెన్సు దర్యాప్తుతో మత్తు దిగిపోయి వుంటుంది.

పత్రికలలో వచ్చే ప్రతివార్తకు తీవ్రంగా స్పందించమని అనగలేము కాని, ప్రాధాన్యత కల్గిన వార్తలనైనా అధికారులు, ప్రభుత్వాధినేతలు పట్టించు కోని, చర్య తీసుకుంటే తప్ప ప్రజా స్వామ్యం మనుగడకు అర్థం వుండదు.

-లోకేంద్ర

# శ్రీనివాస కళ్యాణం

## శ్రీనివాసులూ కాదు, కళ్యాణమూ లేదు- పుచ్చు ప్రేమతీగెలతో చచ్చు కథ అల్లారు!

"శ్రీనివాస కళ్యాణం"- అనగానే ఇదొక పౌరాణిక చిత్రంగా అనుకోవటం సహజం. శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణంగా భావించే అవకాశముంది. కాని ఇది ఫక్తు సాంఘిక చిత్రం. ప్రేక్షకులను యిలా భ్రమింపజేసి మనిలూసి మాకేమ కాయగా చూపి డబ్బు చేసుకోవటం చాలామంది తెలుగు చిత్రనిర్మాతలకు, దర్శకులకు పరిపాటైంది. ప్రేక్షకులు యికనైనా వీరి ఆటలు అరికట్టడం అవసరం.

ఈ చిత్రం కాలూరు కథ జి. సత్యమూర్తిది. మాటలుగూడా ఆయనవే. ఇది ఒక సాధారణమైన ప్రేమకథ.

మేనమామ కూతురు స్వప్న, మేనత్త కొడుకు శ్రీనివాసులు చిన్ననాటినుంచి జంటగా పెరిగారు. చిన్నతనంలోనే వీరు విడిపోతారు. శ్రీనివాసుల్ని, అతని చెల్లెలు లక్ష్మి నిరక్షించలేని స్వప్న హత్యానేరంతో జైలుక్కొని బాల నేరస్థుల పాఠశాలకు చేరుతుంది. శ్రీనివాసుల, లక్ష్మి జన్మిదేవులుని ఒక శిక్షిత రైల్వే ఉద్యోగి (గొల్లపూడి) ఆదరణలో పెరిగి పెద్దవారవుతారు. శ్రీనివాసుల (వెంకటేష్) లలిత ను (భానుప్రియ) ప్రేమిస్తాడు. పెండ్లిచేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఇంతలో స్వప్న (గౌతమి) జన్మిదేవిచ్చి శ్రీనివాసుల వున్న ఇంట్లోనే అద్దెకు చేరుతుంది. చిన్ననాటి బంధాలను తిరగతోడుకుంటారు. శ్రీనివాసుల, లలితను పెళ్ళిచేసుకోవటంకాదని తెలుసుకున్న స్వప్న, తన ప్రేమను త్యాగం చెయ్యాలనుకుంటుంది. అదే విధంగా లలిత స్వప్నను శ్రీనివాసుకు కలపాలనుకుంటుంది. ఈ మధ్యలో అంబోదరం (మోహన్‌బాబు) అనే విలన్ స్వప్నను, లలితను తనవాటినిగా చేసుకోవాలని తాపత్రయ పడతాడు. తన ప్రేమను త్యాగంచేసి ఆసుపత్రిలో చెల్లాలనుకున్న స్వప్నను శిక్షిత రైల్వే ఉద్యోగి పెళ్ళిచెప్పి అపుతాడు. స్వప్న, లలితలు, శ్రీనివాసుల ప్రక్క నిల్చొని పుంటగా శుభం కలుగుతుంది సినిమా.

స్వప్నను, లలితను శ్రీనివాసుల

### చిత్ర సమీక్ష

(గద్దలూరు గోపాలరావు)

ప్రక్కగా నిలిపి చిత్రాన్ని సుఖాంతం చెయ్యటంలో ఈ సినిమా శ్రీనివాసుల, ఆ ఏడుకొండల శ్రీనివాసుల్లాగా ఇద్దరిని స్వీకరించాడు అన్న భావనను దర్శకుడు కోడిరామకృష్ణ కనబరచి పౌరాణిక కథకు చిత్రం పేరును సార్థకత కలగాలని అని అనిపిస్తుంది. కాని ఇందులో విశేషమేమంటే శ్రీనివాస "కళ్యాణం" అని పేరు పెట్టబడిన యీ చిత్రంలో పెళ్ళి చేసుకోవలసిన రెండు ప్రేమ జంటలున్నా ఒక కళ్యాణంగూడా చూపలేదు. కళ్యాణం కంటు అంతా మాటల్లో నే ముగించారు దర్శకుడు.

తనప్రాయంలోనే ప్రేమించుకోవటం, విడిపోవటం, మళ్ళీ కలుసుకోవటం కలుసుకునేలోగా మగ ప్రేమికుడు మరొకరిని ప్రేమించటం, ఒకరికోసం మరొకరు త్యాగం కనపరచటం, పైటెంగులు, డాన్సులు, ఫ్యూయట్లు, ప్రాగుడు, విలన్ ఆగడాలు వెంటవడటం ఇలాంటి మామూలు వన్ని వేగాలతో కూడుకొని ఇది ఒక సాదాసీదా సినిమాలా వుంది.

శ్రీనివాసులపాత్ర చాలావరకు పైటెంగులు, డాన్సులు, డ్యూయట్లకే పరిమితమవుతుంది. కాని అంతా మ్నంచి ఆకర్షణ కల్పించి దర్శకుడు ఆ పాత్రద్వారా మంచి పంచేశాన్ని అందించాడు. చదువుకున్న ప్రతి యువకుడు ఉద్యోగంకోసం ప్రాకులాడక వేరేపనులు చేసుకొని ధీమాగా బ్రతకొచ్చు అనేది ఆ పాత్రచేత చేయించి చూపారు.

జీవితమనే ఐడిలో, దురదృష్టమనే మూస్తాడు పరిస్థితులనేతెరలతో కొట్టడంతో స్వప్న బ్రతుకు భారమవుతుంది. ఆ బరువును, తెలిసినవాటితో కలసాగా కబుర్లుచెప్తూ కుసిగా కనిపిస్తుంది. ఆ పాత్రకు జరిగే ఆకర్షణ, లలిత పాత్ర డాన్సులవరకు హుషారుగా కనిపించినా మిగతా విషయాల్లో నీరసించింది. హాస్యంతో కూడిన విలన్ అంబోదరం పాత్రలో (మోహన్‌బాబు) హాస్యం రాణించింది. కాని విలనీ వికటించింది.

స్వప్న కోసం త్యాగం చేసేందుకు శ్రీనివాసులతో నిర్ణయమైన తనపెళ్ళిని తెగగొట్టమని లలిత, విలన్ చేయూతకోసం ఆతనికి లొంగిపోవాలనుకోవటం, అదే ధోరణిలో లలితను తెలియకుండా ప్రేమ త్యాగంపేరున స్వప్నగూడా విలనుకు చేరువకావాలనుకోవటం సరైన సన్నివేశాలుగా కనిపించలేదు.

స్వప్న తన కూతురని తెలియక అమె తండ్రి అమెను, విలన్ వశంగానికి తీసుకుపోయినదృశ్యము, అక్కడ స్వప్న తన కూతురని తెలుసుకున్న తర్వాత అతను పడ్డబాధ పేలవంగావున్నాయి.

శిక్షిత రైల్వే ఉద్యోగి భార్య సినిమా ప్రశ్నల ఉత్తర మోజాడు నిషిమీరటంతో విసుగనిపిస్తుంది.

డాన్సులు, ఫైట్లు బాగానే వీటిల్లో వెంకటేష్ చలాకీగా కనిపించాడు. నీటి చెరువులో జైలుకెళ్లే వెంకటేష్ మంచి నటుల కోవకు ఎదిగే అవకాశముంది. పాత్రనుకుంటే పరిపక్వతతో నిండిన విలన్ పాత్రలో మోహన్‌బాబు మాటలమీద వాగా సాముచేశాడు. గౌతమి నటన రుచికరంగానేవుంది. భానుప్రియకు తన పాత్రలో నటించటానికిగనక పెద్ద చిక్కులేదు. వేలు నటనాళ్లకి బ్రాగుడు కుబలైంది. గొల్లపూడి తెలైన పాత్రను అలా లాగించేశాడు. మిగతావారు మామూలుగానే నటించారు.

జె. సత్యమూర్తి మాటలు చాలావరకు చిత్రానికి నిపుణులవాలాయి సీతారామశాస్త్రి, వేటూరి, జొన్నవిత్తుల వ్రాసిన పాటల్లో సాహిత్యపు విలువ గోచరిస్తుంది. "ఎందాకా ఎగిరేవమ్మా గోరింకా" "జాబిలివచ్చి జాబైంది"- ఈ పాటలు శ్రావ్యంగావున్నాయి. మహదేవన్ పాటల్లోని సంగీతం బ్రావ్యాన్ని హాయిగాన్ని పెద్ద నాణ్యాన్ని పెట్టి బెదగొట్టారు. వెన్నెలరాత్రిలో కోనెల ప్రాంతంలో ఆకాశమాన గుంట్రని దండ్రునివి తన్నుపంపించగాయూపిన దృశ్యం వల్ల మోహనకృష్ణ కెమెరా ప్రత్యేకత మరికొంత కనిపించారు. ★

## ఊరు - పేరు

(4 వ పేజీ కొరవ)

మూడు శిలా స్తంభాలు నిలిపి యిరుగడల సంతలిసారువలు సోఫానాలు అమగుకట్టగాను ఆచంద్రార్కస్థాయిగాను కట్టించెను.

ఇచట వెంకటకవినాయక ముక్తాఫలశక్తి అంటే 'తల్లి' అని అర్థం. ముత్యములను వెలువరించిన ముత్యపురిన్ని వలె వెంకటపతినాయని కన్న ముత్యపు చిన్న రఘుపతమ్మగారు.

ఈ అర్థంలో ముత్తాపురము లు, ముత్యాల పేట లేదా ఊరు గ్రామము లలో ముత్యాల వ్యాపారులుండుటచేత ముత్తాపురములుగా ఏర్పడి, ముత్తాపురము ముత్తాపురముగా రూపుదాల్చాయి.

### పురిణి-నజ్జాపురం

పురములనుగూర్చి కొంత చర్చించడం జరిగింది. సంస్కృత పదమగు 'పుర'నుండి హిందీలో 'పూర్' తెలుగులో పురములుగా రూపుదాల్చాయి. సింహళభాషలో ను, కన్నడభాషలో ను స్వర్గంగా 'పుర' అని వ్యవహరించుదురు.

వీటికి ఉదాహరణ:-అమరాపుర, జయవర్ధనపుర (శ్రీలంక) కనకపుర (కర్నాటక) ఉసెంద్రపుర, కుందాపుర (కొందాపుర)

నెల్లూరు మండలంలోని చాలా పురములనుగూర్చి చర్చించడం జరిగింది. ఇక 'పురిణి', నజ్జాపురం మిగిలివున్నవి.

'పురిణి' 'పురణి' మండి మూర్చి వెంది పుంతవచ్చు. ఇం అంటే భూమి. భూ కీనుసంట్లో కొన్ని గ్రామాలు ఏర్పడి వుంతరం యి చివర లో చర్చించడం

అవి: కావలి కావలూరు:- కావు దంగుగల భూమి, ఒకటి: ఒకటి:ఇం -- ఉపాధ్యాయునికి ఇచ్చిన భూమి, అంటే అగ్రహారము.

కూపిలి: కూప్పులు: కూప్పుభూమి మొదలుగాగలవి

అంగ్లభాషలో ప్రాజెక్టుల ప్రక్కన ఏర్పడిన యింక్ల సముదాయాలను టౌన్ షిప్స్ అంటారు.

వీటికి ఉదాహరణ:- రిగ్రానంగల్ టౌన్‌షిప్, శ్రీశైలం టౌన్‌షిప్.

ఈ అర్థంలో పురిణి పుర ఇలనుండి పురణినుండి పురిణిగా మార్పు చెందింది. పురణి అంటే పురపాలిత మన్ననూటు

నజ్జాపురం:- నజ్జలు పండే భూమిగా పుంతవచ్చు లేదా నజాపుగా జరిగే పూరు అంటే మంచిపూరు అన్నమాట.

### బాలు గానం

(9 వ పేజీ కొరవ)

కోల్పోయినందుకు బాలు తన సామర్థ్యాన్ని తెలిపాడు. అలాగే కృష్ణ ఈ రాబల తండ్రి గతించినందుకు తన బాధను వ్యక్తంచేశాడు. తాతాకాలంక శ్యాక పిల్లిద్దరూ ఇట్టా కలుసుకుని మాట్లాడుకున్నారు. దీంతో వీరిమధ్య అద్భుతమైన వున్న అనుబంధం క్రమక్రమంగా తొలగి పోవడానికి వీలు ఏర్పడింది.

ఆద్యోకద్దరూ మంచివారే. జతిగిందంటా పీకలదాకా ఇద్దరూ మరచిపోగలరు. అలా త్వరలోనే కృష్ణకు బాలు గానం చేయవచ్చు దీంతో సంతోషించేవారెందరో వున్నా- ఏడ్చేవారూ కొందరు లేకపోలేదు.

# నెల్లూరు సంగతులు

(4 వ పేజీ కొరవ)

నాట్య ప్రదర్శన ఏర్పాటుచేశాను. రెండు వ్వరగ గంటలపాటు కన్నులపండుపుగా జరిగిన ఈ నృత్య ప్రదర్శనలో కుమారి శోభ పుష్పాంజలి, "జతిస్వరం" రాగమాలిక మిశ్రచాపుతాళంలో, "వర్ణం" తోడిరాగంలో, మోహనకళ్యాణిలో కీర్తన, పూర్వికళ్యాణిలో "నీ మాటలే" జావళి ప్రదర్శించి సభికులను అలరించారు. భానటంగా తల్లి శ్రీమతి సుభద్రా నటరాజ నట్టువాంగం, శ్రీమతి రంజని స్వామినాథ గాత్రం, శ్రీ బాలసుందర మృదంగం, శ్రీ బాలసాయి వేణుపుతో వద్దక ప్రదర్శనకు వన్నెతెచ్చారు.

తొలుత జరిగిన సభకు ఆర్.ఎం.ఓ. శ్రీమతి ఎర్నా చంద్రశేఖర్ ముఖ్య అతిథి; కళాప్రియ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె సత్యవతి అధ్యక్షించారు. శ్రీమతి ఎర్నా కళాప్రియ తరపున శోభ నటరాజను శాలువతో సత్కరించారు. శ్రీమతి ప్రయాగలలిత స్వాగతించారు.

### రోడ్డుపై డ్రైనేజి

నెల్లూరు బాలాజీనగర్‌లో పెద్ద పెద్ద బంగళాలు కట్టుకున్న ఐపొధికార్లు కూడా తమ ఇండ్లలోనుండి వచ్చే మురుగునీటిని యధేచ్ఛగా రోడ్డుమీద వదిలేసి ఆనందిస్తున్నారు. ఇదేమిటని వీళ్లను అడిగే నాధుడు లేడు. కాంపౌండ్లో నెల్వనుపనిన మురుగునీరు రోడ్డుప్రక్కన చేరిపోవటంతో దుర్వాసన, దోమలు చేరి ఆనారోగ్యానికి దారితీస్తున్నాయి. మురుగునీటి ప్రవాహం మరీ ఎక్కువైనప్పుడు రోడ్డుమీదకు వచ్చేసి, వచ్చేపోయే వాహనాల పాదచారులకు అభిషేకం చేస్తున్నాయి. మున్సిపల్ అధికార్లు గుగగమనించి ఈ మురుగు నీటిని కాలవల్లోకి మళ్ళించాలి.

### స్వాతి స్వామినాథ్ భరతనాట్యం

దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో విజయదశమినాడు కళామందిర్ సాంస్కృతికసంస్థ ఆధ్వర్యంలో కుమారి స్వాతి స్వామినాథ్ (హైదరాబాద్) భరతనాట్య ప్రదర్శన జరిగింది.

ఆంజనేయ, రాగమాలికలో ప్రారంభమైన ప్రదర్శన రామాయణశబ్దం, దేవిస్తుతి, అదిగో అల్లదిగో, రాధికా కృష్ణా అష్టపది, రాగమాలికలో గొల్లకలాపంతో సభను రంజింపజేసింది. శ్రీమతి శైలజ గాత్రం, శ్రీ రాధాకృష్ణ వయొలిన్‌తో సహకరించారు. కుమారి ఆక్కా వర్మ నర్తకిని సన్మానించారు. కళామందిర్ అధ్యక్షుడు శ్రీ దాశరధి వందనాలు చెప్పారు.

### పారిశ్రామికులకు ఒక వార్త

పరిశ్రమలు స్థాపించాలనే ఉత్సాహం ఉన్నవారికి సోవియట్ రష్యావారు ఒక మంచి అవకాశం కలుగజేస్తున్నారు. నగరం తయారు చెయ్యడానికి యంత్ర పరికరాలు సోవియట్‌వారే సరఫరాచేస్తారట. తయారైన సరకులను రష్యాకు పంపడానికిగూడా వాళ్లే ఏర్పాట్లు చేస్తారట. ఇందుకు సంబంధించి నవంబర్ 14 తేదీన ఢిల్లీ లో యంత్రపరికరాల ప్రదర్శన ఒకటి రష్యావారు ఏర్పాటు చేస్తారట. ఈ వివరాలకి సంబంధించిన వివరాలు నెల్లూరు జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యదర్శి శ్రీ పొట్లూరి సుబ్రహ్మణ్యంగారిని సంప్రదించి తెలుసుకోవచ్చు.

### శిథిల పట్టాలు

నెల్లూరుజిల్లాలో ఏ విధమైన ఆక్రమణలులేని అక్రమిత స్థలాలకు ఇటీవల రెవెన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పట్టాలు పంచారు. 15, 20 సంవత్సరాలుగా నివాసం ఏర్పరచుకున్న 187 మందికి పట్టాలిచ్చారు. ఇవి వెంకటరెడ్డినగర్‌లో 73 ప్రగతినగర్‌లో 114; వీటిలో పెద్దలకు కుటుంబాలవారికి 19, పేద్దలకు తెగలవారికి 26, వెనుకబడిన తరగతులవారికి 87, ఇతరులకు 55 పట్టాలు లభించాయి. కొన్ని రెవెన్యూ శాఖవారు ఏలా రణచేసిన తర్వాత ఆక్రమణదారులకు మరికొన్ని స్థలాలకు పట్టాలిస్తామని మంత్రి చెప్పారు. ★





పురపాలకసంఘ కార్యాలయము - నెల్లూరు, 17-9-1987 తేది

ఆర్. సి. నెం. 4540/87-ఎఫ్2.

## ఎరువుల వేలము నోటీసు

నెల్లూరు పురపాలక సంఘములో 1986-87 సంవత్సరములో తయారైన ఎరువు మరియు 83-84, 84-85, 85-86 సంవత్సరము లో తయారై వేలము వేయబడక మిగిలియున్న ఎరువును 16-10-87 తేది ఉదయము 11 గం:టలకు మునిసిపల్ ఆఫీసు ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలము పాటలో పాల్గొనదలచినవారు లాటు ఒక్కింటికి రు 100/-లు ధరావత్తు వేలము జరిగే ముందు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చును. మిగతా వివరములు మునిసిపల్ ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

యన్. జగ్గిరెడ్డి
కమీషనరు

# అణచివేస్తారా?

(మెదలిపేట కొరవ)

శ్రీనివాసులురెడ్డి తెలివైన రాజకీయ వాది కాబట్టి కొరగాదా తాను లాగకుండా, ఎన్టీఆర్ తనతో కాళ్ళబేరానికి వచ్చేటంత వరకు వేరోకపుల వహనవం వదిపారు; ఆ తర్వాత తనే కాళ్ళుపట్టుకోవడానికి సిద్ధపడ్డాడు. రాజకీయాలలో నీతి, నియమం, సిగ్గు, అభిమానం, మర్యాద, వ్యక్తిత్వం ఏమీ అవసరంలేదని మరొక సారి రుజువుచేశారు రామయ్య, శీనయ్య లిద్దరూ!

అయితే ఈ 'రాజీ' శాశ్వత ప్రాతిపదికపై జరిగిందని మాత్రం ఎవరూ భావించలేకుండారు. ప్రజాదృష్టిలో తాను, తన పార్టీ చులకన కాకుండా, పాలపాంగుపై నీళ్ళుచల్లే ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరించాగలరు; తన అధికారాన్ని సవాల్ చేసి, తన బ్రతుకును బజారుపాలు చేసిన రెవిన్యూమంత్రిని ఆయన క్షమించారని చెప్పలేకపోతున్నారు. చంద్రశేఖరరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతోనే, అది ఎంత నిరంకుశత్వంతో ఆ చర్య చేయడం వల్లనే తన పదవి పోయిందని తీర్మానించినట్లు ముఖ్యమంత్రి పదవికి మంగళగీతం పాడించారని ముఖ్యమంత్రి వద్దకు వచ్చారు. తాను ఎంత దర్పంతోనూ గంగాధరాన్ని తొలగించలేకపోయామనే బాధ శ్రీనివాసులురెడ్డి బహిరంగంగానే వ్యక్తంచేస్తున్నారు "నేను సిగ్గువిడిచి, అవమానాలు దిగమింగి సర్దుకపోవడమే గాక, నా భార్యనుకూడా ఒంటరిగా ఆయన గదికి పంపి ప్రాధేయపడినా ఆయన మనసు కరగలేదని" శ్రీనివాసులురెడ్డి వాపోతున్నట్లు సన్నిహితులు చెప్తున్నారు.

ఈ రాజీకి ధూళి సద్దుమణిగిన తర్వాతనైనా ఎన్టీఆర్ మనోభిప్రాయం, తదనంతర చర్యలు ప్రశాంతానికి వెలుగు కావు. అయితే తక్షణం శ్రీనివాసులురెడ్డిని 'సైజు'కు తగ్గించే కార్యక్రమం మాత్రం మొదలౌతుందని భావిస్తున్నారు. నెల్లూరుజిల్లా రాజకీయాలలో ఆయనకు పోటీగా ఒక వర్గాన్ని ప్రోత్సహించడం తప్పనిసరి. ఈ అదృష్టం రామచంద్రారెడ్డిని వరిస్తుందో; లేక రమేష్ రెడ్డి, నారసింహారెడ్డిల జంటకు తగులుతుందో ఇప్పుడే చెప్పలేము.

నెల్లూరుజిల్లాలో జరుగుతున్న విజిలెన్స్ దర్యాప్తు 'దేనికోసం' శ్రీనివాసుల రెడ్డి స్వయంగా బ్లాక్ మెయిల్ చేసేందుకు విశ్వసనీయ వర్గాల కథనం. తప్పు తన మీదకు నెట్టి దర్యాప్తు చేస్తున్న సమయంలో శ్రీనివాసులురెడ్డిని ఆయుటకు పంపి హీరోని చేసేకంటే, కొంతకాలం వ్యవధి ఇచ్చి తప్పు అతనిపైకే నెట్టి సాగనంపడం ఉచితమని ఎన్టీఆర్ భావిస్తున్నట్లు చెప్తున్నారు. ఈ దూరాలోచన లేకుంటే, ఇప్పుడు ఆయన జటుపంటి అవమానానికి సిద్ధపడిపుండడు. అవినీతి ఆరోపణల పత్రాలతో తననెట్లా బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నించాడో, తానూ అదే ధోరణిలో విజిలెన్స్ దర్యాప్తు నివేదిక ద్వారా శ్రీనివాసులురెడ్డిని బెదిరించడానికి ఎన్టీఆర్ ప్రయత్నించినా ఆశ్చర్యం లేదు. ఈరకమైన వైఖరులు వారికి కొత్తకూడా కాదు. నెల్లూరుజిల్లాలో రామనారాయణరెడ్డిని జన్మశత్రువుగా అణచి వేస్తూ వచ్చారు.

శ్రీనివాసులురెడ్డి ఇది గ్రహించలేని మూర్ఖుడు కాదు; అవినీతి జరిగితేనేం, ఇప్పటికి సర్దుకున్నట్లు నటించినా, అదనుచూసి తనను అణచివేయడానికి ఆయనెప్పుడు ప్రయత్నిస్తాడన్న సంగతి ఈయనకు తెలుసు. అందుకే పత్రికా విలేఖరులతో సంబంధాలను పటిష్టంగా వుంచుకొనేందుకే యత్నిస్తున్నారాయన.

తుఫాను ముందరి ప్రశాంతతవలె, ప్రస్తుతం కాపున్న రాజధాని రాజకీయ వాతావరణం తిరిగి వేడెక్కడానికి ఎక్కువ వ్యవధి పట్టకపోవచ్చు. అంతరూ అంగీకరిస్తున్న సత్యం ఇరోజు ఏరోజైనా కావచ్చు ★

## జిల్లా వార్తలు

(కప పేట కొరవ)

రావడంలేదు, ఇక పిల్లలకు పాఠాలు జరిగేదెట్లా? వాళ్ళు పరీక్షలు రాసేదెట్లా?

ఈ హైస్కూలు పరిస్థితి అంతా అగమ్యగోచరంగా వుందని గ్రామస్థులు వాపోతున్నారు. తాము ఈ బడికోసం 30 వేలు చందాగా కట్టామని గ్రామస్థులు చెప్తున్నారు. బడిలో ఫర్నీచర్ కోసం ఇంకొక 12 వేలుకూడా కట్టారట. అయినా స్కూలులో ఉపాధ్యాయులుగాని, ఇల్లజనానికి వేయుంచలేదని గ్రామస్థుల ఫిర్యాదు.

### పెండింగ్ పడుతున్న మండలాధీశుడు

వెంకటగిరి మండలాధీశుడు పదవి గర్వంతో ఎగిరెగిరి పడుతూ కమ్యూనిస్టు కాపరుణ్ణాడని గూడూరు రెవిన్యూ సర్వీసెస్ కార్యదర్శి శ్రీ బి. ఉమామహేశ్వరరావు ఆరోపిస్తున్నారు. విధినిర్వహణలోవున్న మండల రెవెన్యూ ఉద్యోగిని మండలాధ్యక్షుడు కర్రతో కొట్టాడని, ఇది చాలా అమానుషమైన, అనాగరిక చర్య అని ఆయన అంటున్నారు. మండలాధ్యక్షుని చర్యమీద విచారణ జరిపించాలని, విధి నిర్వహణలోవున్న రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నారు.

### నారాయణరెడ్డిపేట బడి

నారాయణరెడ్డిపేట జి. ప్ర. వ. ఉన్నత పాఠశాలకు విజయదశమినాడు రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి రిబ్బను కత్తిరించారు.





Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001